


# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499




సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 6 సంపుటి : 13 - సంచిక 190 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ సోమవారం 25- 11 - 2024 పేజీలు : 8


### ఈ నెల 29న విశాఖలో

## ప్రధాని మోదీ పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మోదీ
- విశాఖలో రోడ్ షో, బహిరంగ సభ ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా కలెక్టర్ ప్రసాద్




ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి వస్తున్నారు. ఈ నెల 29న ఆయన విశాఖలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ప్రధాని మోదీ రోడ్ షో, బహిరంగ సభకు హాజరు కానున్నారు. ప్రధాని వస్తుండడంతో, ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. సాయంత్రం 4.30 గంటలకు ఆంధ్రా వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో మోదీ సభ ఏర్పాటు చేశారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఇతర ప్రాజెక్టులకు ఈ సభ నుంచి మోదీ శంకుస్థాపన చేయనున్నారు.

# ప్రభుత్వ భూములకు రెక్కలు



- వెదుళ్లనరవ సర్వే నంబరు 102లో ఆక్రమించి చదును చేసిన గెడ్డవాగు ప్రభుత్వ భూమి
- వెదుళ్లనరవలో రూ.కోట్లు విలువైన స్థలాలు కబ్జా
- ప్రజల ఫిర్యాదులతో 'రెవెన్యూ' హెచ్చరిక బోర్డులు
- తెల్లవారేసరికి బోర్డులు మాయం చేస్తున్న ఆక్రమణదారులు
- స్థలాల చుట్టూ ప్రహరీగోడల నిర్మాణం

మరికొన్నిచోట్ల జిరాయితీతో కలిపి.. ప్లాట్లుగా విక్రయం మండలంలోని వెదుళ్లనరవలో విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు రెవెన్యూ అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ కబ్జాదారులు బేఖాతరు చేస్తున్నారు. కొంతమంది స్థానిక నాయకులు ఖాళీగా వున్న ప్రభుత్వ స్థలాలు, భూములను కబ్జా చేయడం పరిపాటిగా మారింది. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని ఏర్పాటు చేస్తున్న హెచ్చరిక బోర్డులను సైతం పీకిపారేస్తున్నారు. వెదుళ్లనరవ జీవీఎంసీ పరిధిలో ఉండడం, పారిశ్రామిక ప్రాంతం దువ్వాడకు అను కొని ఉండడంతో ఇక్కడ భూముల విలువ విపరీతంగా పెరిగి పోయింది. గజం రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఉంది.వెదుళ్లనరవ సర్వే నంబరు 118లో 2.4 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇప్పటికే సుమారు 1.5 ఎకరాల భూమి అన్యాక్రాంతంకాగా సుమారు 80 సెంట్లు మిగిలి ఉంది. గతంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకొని విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను పీకేశారు. భూమి చుట్టూ ఇటుకలు, కాంక్రీటు పలకలతో ప్రహరీ గోడ నిర్మించారు.వెదుళ్లనరవ సర్వే నంబరు 102లో 3.87 ఎకరాలు గెడ్డ/వాగు పోరంబోకు భూమి, సర్వే నంబరు 101లో 96 సెంట్ల ప్రభుత్వ భూమి(గయాళు) ఉంది. వీటి పక్కనే వున్న జిరాయితీ భూములను ఓ వ్యక్తి కొనుగోలు చేసి, గెడ్డవాగు భూమి, గయాళు భూమి ఆక్రమించాడు. అనం తరం లే-అవుట్ వేసి ప్లాట్లుగా అమేశాడు. ఈ భూముల్లో కొంత మంది ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, సర్వే నంబరు 101లో కొంత భూమి ఖాళీగా ఉంది. దీనిని గతంలో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇదిలావుండగా కొంత మంది చోటా నేతలు సర్వే నంబరు 102లో ఖాళీగా ఉన్న సుమారు 1,000 గజాల స్థలాన్ని అమ్మకానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు చెబుతున్నారు.




- కొత్త రుణాలతో పాటురెన్యువల్స్ కూడా అధికమే
- నల్లగొండ జిల్లాలో వానాకాలంలో రూ.7,399కోట్లు మంజూరు
- యాసంగిలో రూ.2,204.31కోట్లు
- సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో 80శాతం మేర పూర్తి

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వానాకాలంలో బ్యాంకర్లు లక్ష్యానికి మించి రుణాలు మంజూరు చేశారు.

కొత్త రుణాలతో పాటు రెన్యువల్స్ కూడా చేయడంతో లక్ష్యం మించింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయడంతో కొత్త రుణాలు ఇచ్చేందుకు మార్గం సుగమమైంది. దీంతో బ్యాంకర్ల రుణ లక్ష్యం దాటింది.వానాకాలంలో పంట రుణాలు అధికంగా ఇవ్వడంతో సీజన్‌లో రైతులకు ప్రయోజనం చేకూరింది. బ్యాంకర్లు అత్యధికంగా పంట రుణాలకు ప్రాధాన్యం ఇచ్చారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా రుణాలు మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చివుంటే రైతులు పంట రుణాలు తక్కువగా తీసుకునే అవకాశాలు ఉండేవి. అయితే పార్లమెంటు ఎన్నికల ముందు గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ఎలా మంజూరు చేసిందో అదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుబంధు నిధులను ఎన్నికల ముందు రైతుల ఖాతాల్లో జమ చేసింది.

-మిగతా2లో

## సజ్జల భార్గవరెడ్డి సహా 16 మందికి పోలీసుల నోటీసులు

- సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు
- వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం
- రేపు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో స్పష్టీకరణ




సోషల్ మీడియాలో తమ నేతలపై అసభ్య, అభ్యంతకర పోస్టులను కూటమి ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించడంలేదు. ఈ క్రమంలో వైసీపీ సోషల్ మీడియా వింగ్ రాష్ట్రస్థాయి నేతలు సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిలకు పోలీసులు 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. రేపు (నవంబరు 25) విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వీరితో పాటు మరో 15 మందికి

## సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను విచారించిన ఎన్ హెచ్ఆర్ సీ

- ఇటీవల లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ పై దాడి
- రైతులపై కేసులు... అరెస్టయి సంగారెడ్డి జైలులో ఉన్న రైతులు
- రైతులను 5 గంటల పాటు విచారించిన మానవ హక్కుల కమిషన్

2లో




### విశాఖలో రైల్వే జోన్ కార్యాలయం కోసం టెండర్ల ఆహ్వానం

- డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలన్న రైల్వేశాఖ
- టెండర్లు దక్కించుకున్నవారు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచన
- మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం
- ఈ కార్యాలయం నిర్మాణానికి రూ. 149.16 కోట్ల వ్యయం




## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాతాపూర్, చంద్రకల్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతు లు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని ఆయన సూచించారు. ప్ర భుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేం ద్రాల్లోనే

-మిగతా2లో

## సుప్పినీ... సుద్దపూస అంటూ జగన్ కు ఐదు పాయింట్లతో కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

- కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్న జగన్
- మూడు విడతల ఫీజు రీఎంబర్స్ మెంట్ చేయలేదని ఆరోపణ
- చెత్త పాలన మీద అంటూ ఏకిపారేసిన నారా లోకేశ్
- నా నెత్తిన రూ.6,500 కోట్ల బకాయిలు పెట్టారంటూ ఆగ్రహం

2లో




చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని, మూడు విడతల ఫీజు రీఎంబర్స్ మెంట్ చేయకపోవడంతో విద్యార్థులు చదువు మానుకోవాల్సి వస్తోందని వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో ధ్వజమెత్తడం తెలిసిందే. దీనిపై ఏపీ విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అంశాల వారీగా ఐదు పాయింట్లతో బదులిచ్చారు.

1. చిన్న పిల్లల చిక్కీ డబ్బులు సైతం ఎగ్గొట్టిన సుప్పిని తాను సుద్దపూసని అనడం విచిత్రంగా ఉంది జగన్ గారు! గుడ్లు, చిక్కీలు మొదలుకొని ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిల వరకూ మీరు నా నెత్తిన పెట్టి పోయిన బకాయిలు అక్షరాలా రూ. 6,500 కోట్లు. ఫీజు మొత్తం కడతానని చేతులెత్తేసిన

## తెలుగు సినీ ప్రేక్షకులకు ఈరోజు చిరస్మరణీయ దినం: నారా భువనేశ్వరి

- నేటితో ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు
- 1948 నవంబరు 24న ఎన్టీఆర్ తొలి చిత్రం మనదేశం విడుదల
- ఆ చిత్రంలో పోలీస్ ఇన్ స్పెక్టర్ పాత్ర పోషించిన ఎన్టీఆర్
- ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగు వారికి

2లో




## కూటమి సర్కార్‌పై వైసీపీ మాజీ మంత్రి అంబటి ఫైర్

- వైసీపీ నేతలపై అసత్య పోస్టులు పెడుతున్నారన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసినా కేసులు నమోదు చేయడం లేదన్న అంబటి
- న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించిన అంబటి

2లో



## రుణాలు లక్ష్యానికి మించి

ఆ తరువాత రైతు భరోసాపై రైతులతో, అధికారులతో విస్తృతంగా చర్చించి ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం సమాలోచనలు చేసి నా, అది నేటికీ అమలుకు నోచుకోలేదు. గత ప్రభుత్వం ఒక్కో సీజన్‌లో ఎకరాకు రూ.5వేల వరకు రైతుబంధు ఇవ్వగా, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7500 చొప్పున ఏడాదికి రెండు పంటలకు, మొత్తం ఎకరానికి రూ.15వేల వరకు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అయితే ఇది నేటికీ ఆచరణకు నోచుకోలేదు. బ్యాం కు రుణాలు మాత్రం పెద్ద మొత్తంలో అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలీకృతమైంది.

**నల్లగొండ జిల్లాలో రూ.7,399కోట్లు**

నల్లగొండ జిల్లాలో వానాకాలం సీజన్‌లో బ్యాంకర్లు ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించారు. జిల్లా వ్యాప్తంగా రూ.3,301కోట్ల బ్యాంకు రుణాలు ఇవ్వాల్సి ఉండగా, అంతకు మించి రూ.7, 399కోట్లు పంపిణీ చేశారు. రూ.4,098కోట్లు అధికంగా బ్యాంక ర్లు రుణాలు మంజూరు చేశారు. ఎప్పటికప్పుడూ జిల్లాలో మండల, నియోజకవర్గ స్థాయిలో సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేస్తూ లీడ్ బ్యాంకు అధికారులు లక్ష్యాన్ని అధిగమించేలా కృషి చేశారు. రుణమాఫీ జరగడంతో తిరిగి కొత్త రుణాలు ఇచ్చేందుకు కలిసి వచ్చింది. సుమారు రూ.1,600కోట్ల మేర రైతులకు రుణమాఫీ జరిగింది. దీంతో 2లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రూ.2లక్షలకు పైగా రుణం ఉంటే ప్రభుత్వం మాఫీ చేయకపోవడంతో రైతులు ఎదురుచూస్తున్నారు. రూ.2లక్షలకు పైగా ఉన్న రుణాలు ఎప్పుడు మాఫీ అవుతాయో ప్రభుత్వం స్పష్టతలేదు. ఇప్పటికే వ్యవసాయ అధికారులు, బ్యాంకర్ల నుంచి ప్రభుత్వం నివేదిక తీసుకుంది. ఈ రుణాలకు సంబంధించి రుణమాఫీ విధివిధానాలు ఖరారు చేయాల్సి ఉంది. వానాకాలం సీజన్‌కు ముందునుంచే రుణాల పంపిణీ జరిగింది. పంటలకు రుణపరిమితి అధికంగా ఉండటంతో లక్ష్యాన్ని చేరడం సులువైంది. సూర్యాపేట జిల్లాలో రూ.2,614కోట్లు, యాదాద్రి జిల్లాలో రూ.2,268కోట్లు రుణాల లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 80శాతం మేర పంపిణీ పూర్తయింది. ఈ రెండు జిల్లాల్లో కూడా గతంకంటే అధికంగానే రుణాలను బ్యాంకర్లు మంజూరు చేశారు.

**యాసంగి రుణాల పంపిణీకి ప్రణాళిక**

అ?ధికార యంత్రాంగం యాసంగి సీజన్‌లో రుణాల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసింది. నల్లగొండ జిల్లాలో ఇప్పటికే నాన్ ఆయకట్టు ప్రాంతంలో సీజన్ మొదలైంది. ఈ సారి యాసంగి సీజన్‌లో రూ.2,204.31కోట్ల రుణాన్ని ఇచ్చేందుకు అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం రుణపరిమితి కింద వరికి ఎకరాకు రూ.50వేల వరకు రుణమిస్తున్నారు. ఈ యాసంగిలో కేవలం వరిపంట అధికంగా సాగుకానుంది. మెట్టపంటలు అధికంగా ఉండవు. ఈ నేపథ్యంలో వరి సేద్యం కోసం రుణాలు విరివిగా ఇచ్చేందుకు నిర్ణయించారు. అయితే వానాకాలంలో వరితో పాటు పత్తి, మెట్ట పంటలు సాగుకానున్నందున రూ.3,301కోట్లు రుణ లక్ష్యంగా నిర్ణయించారు. యాసంగిలో మాత్రం కేవలం వరి పంట సేద్యం అవుతున్నందున లక్ష్యాన్ని తక్కువగా విధించారు. ఈసారి సాగర్ ఆయకట్టుతో పాటు మూసి, డిండితో పాటు మైనర్ ప్రాజెక్టుల కింద వరిసాగు అధికం కానుంది. కొంత మేరకు భూగర్భ జలాలు కూడా వృద్ధి చెందడంతో యాసంగి సీజన్‌లో బోరు బావుల కింద కూడా వరి సేద్యం కానుంది. వరిసాగు కూడా ఖర్చు అధికం కానుంది. కూలీలు, పొలాల దున్నకం, విత్తనాలు, ఎరువుల వాడకం అధికంగా ఉండనుండంతో ఎకరాకు రూ.50వేల వరకు రుణాన్ని బ్యాంకర్లు మంజూరు చేయనున్నారు.

**కొత్త, రెన్యూవల్స్‌తో పెరిగిన రుణాలు :శ్రామిక్, నల్లగొండ జిల్లా ఎల్‌డీఎం**

ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని మించి జిల్లాలో రుణ పంపిణీ జరిగింది. బ్యాంకర్ల సహకారంతో రుణాలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో కొత్త రుణాలతో పాటు రెన్యూవల్స్‌ను అధికంగా చేయడం వల్ల వానాకాలంలో రూ.7,399కోట్లు రైతులకు మంజూరు చేశాం. ఇదంతా రుణమాఫీ కావడంతోనే జరిగింది. కొత్త రుణాలతో పాటు రుణాల రెన్యూవల్స్ కూడా కావడంతో లక్ష్యానికి మించి రుణపంపిణీ జరిగింది.

# సుప్పినీ... సుద్దపూస అంటూ జగన్ కు ఐదు పాయింట్లతో కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

చెత్త పాలన మీది. ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో ఫుట్ బాల్ ఆడుకుంది మీరు.

2. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతారాహిత్యంగా ఉండి ప్రతిపక్షంలోకి రాగానే విలువలు వల్లించడం మీకే చెల్లింది సుప్పిని జగన్ గారు. విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే సర్టిఫికెట్లు రాక లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది.

నేను యువగళం పాదయాత్ర చేసేటప్పుడే మీ నిర్వాకాన్ని విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని సమస్య పరిష్కరించాం. గత ప్రభుత్వ బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాల్సిందిగా కళాశాలలను ఆదేశించాం. ఇకపై ఫీజు రీయింబర్స్ మెంట్ సొమ్మును నేరుగా కళాశాలలకు చెల్లించేలా ఇటీవలే నిర్ణయం కూడా తీసుకున్నాం.

3. అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం నిర్ణయాలు తీసుకుని గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మీ అనాలోచిత, అవినీతి విధానాల కారణంగా గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో 4 లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయిన విషయం వాస్తవం కాదా?

ఉపాధ్యాయులు, విద్యార్థులను సిద్ధంగా చెయ్యకుండానే సిబిఎస్ఈ పరీక్షా విధానం తీసుకొచ్చారు. మేం అధికారంలోకి వచ్చాక సీబీఎస్ఈ పరీక్షా విధానంలో నిర్వహించిన పరీక్షల్లో 90శాతం మంది ఫెయిలయ్యారు. నీ నిర్ణయాలు బ్లైండ్‌గా ఫాలో అయితే ఆ పిల్లలు అంతా బోర్డు పరీక్షల్లో తప్పి డిప్రెషన్లోకి వెళ్లేవారు.

ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెంచకుండా, టోఫెల్, ఐబీ శిక్షణ ఇచ్చేవారు లేకపోయినా అమలు చేసామని డబ్బా కొట్టుకోవడం. ఇలా ఒక్కటేంటి విద్యా వ్యవస్థను నాశనం చేసిన పాపం మీదే జగన్ గారు.

4. నాడు - నేడు అంటూ పబ్లిసిటీ పీక్‌కు తీసుకెళ్లారు కానీ విషయం వీక్ అని తేలింది. నా క్షేత్రస్థాయి పర్యటనల్లో కనీసం పిల్లలు కూర్చోడానికి బల్లలు, తాగునీరు, టాయ్ లెట్లు లేని పాఠశాలలు దర్శనమిస్తున్నాయి. ఇక ట్యాబులు ఇంటికి ఇవ్వడం వలన జరుగుతున్న అనర్ధాలను మీరు నేరుగా తల్లితండ్రులను అడిగి తెలుకోవచ్చు. అందుకే మేము స్కూళ్లలోనే పిల్లల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.


5. రాష్ట్రంలో గత ఐదేళ్లలో మీ వల్ల భ్రష్టు పట్టిన విద్యారంగాన్ని గాడిన పెట్టడం మా బాధ్యత. మీరు చేసిన విధ్వంసాన్ని ఒక్కొక్కటిగా సరిచేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టులను మెగా డీఎస్సీతో భర్తీచేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతాం.

లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు భ్రమింపజేసే కనికట్టు విద్యలో మాస్టర్స్ చేసిన మీకు విద్యారంగంలో మేం చేస్తున్న మంచిపనులు కన్పించకపోవచ్చు. ఎవరేమనుకున్నా రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలని చంద్రబాబుగారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం సంకల్పించింది. మీలాంటి మారీచులు ఎంత తప్పుడు ప్రచారం చేసినా విద్యారంగ సంస్కరణల విషయంలో మా అడుగు ముందుకే!

## ఐపీఎల్ వేలం వివరాలు...

రిషబ్ పంత్– రూ.27 కోట్లు (లక్నో సూపర్ జెయింట్స్)
శ్రేయాస్ అయ్యర్– రూ.26.75 కోట్లు (పంజాబ్ కింగ్స్)
వెంకటేశ్ అయ్యర్– రూ.23.75 కోట్లు (కేకేఆర్)
యజువేంద్ర చహల్– రూ.18 కోట్లు (పంజాబ్ కింగ్స్)
జోస్ బట్లర్– రూ.15.75 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
కేఎల్ రాహుల్– రూ.14 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
జోష్ హేజిల్ వుడ్– రూ.12.50 కోట్లు (ఆర్సీబీ)
జోఫ్రా ఆర్చర్– రూ.12.50 కోట్లు (రాజస్థాన్ రాయల్స్)
ట్రెంట్ బౌల్ట్– రూ.12.50 కోట్లు (ముంబయి ఇండియన్స్)
మహ్మద్ సిరాజ్– రూ.12,25 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
మిచెల్ స్టార్క్– రూ.11.75 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
ఫిల్ సాల్ట్– రూ.11.50 కోట్లు (ఆర్సీబీ)
ఇషాన్ కిషన్– రూ.11.25 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
జితేశ్ శర్మ– రూ.11 కోట్లు (ఆర్సీబీ)
మార్కస్ స్టొయినిస్– రూ.11 కోట్లు (పంజాబ్ కింగ్స్)
కగిసో రబాడా– రూ.10.75 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
టి.నటరాజన్– రూ.10.75 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
మహ్మద్ షమీ– రూ.10 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
నూర్ అహ్మద్– రూ.10 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)
రవిచంద్రన్ అశ్విన్– రూ.9.75 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)
అవేష్ ఖాన్– రూ.9.75 కోట్లు (లక్నో సూపర్ జెయింట్స్)
ప్రసిద్ధ్ కృష్ణ– రూ.9.5 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
జేక్ ఫ్రేజర్ మెక్ గుర్క్– రూ.9 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
లియామ్ లివింగ్ స్టన్– రూ.8.75 కోట్లు (ఆర్సీబీ)
హర్షల్ పటేల్– రూ.8 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
డేవిడ్ మిల్లర్– రూ.7.5 కోట్లు (లక్నో సూపర్ జెయింట్స్)
ఆన్రిచ్ నోర్కియా– రూ.6.5 కోట్లు (కేకేఆర్)
హ్యారీ బ్రూక్– రూ.6.25 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
డెవాన్ కాన్వే– రూ.6.25 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)
వనిందు హసరంగ– రూ.5.25 కోట్లు (రాజస్థాన్ రాయల్స్)
నమన్ ధీర్– రూ.5.25 కోట్లు (ముంబయి ఇండియన్స్)
ఖలీల్ అహ్మద్– రూ.4.80 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)
మహీశ్ తీక్షణ– రూ.4.4 కోట్లు (రాజస్థాన్ రాయల్స్)
అబ్దుల్ సమద్– రూ.4.2 కోట్లు (లక్నో సూపర్ జెయింట్స్)
గ్లెన్ మ్యాక్స్ వెల్– రూ.4.2 కోట్లు (పంజాబ్ కింగ్స్)
నేహాల్ వధేరా– రూ.4.2 కోట్లు (పంజాబ్ కింగ్స్)
రచిన్ రవీంద్ర– రూ.4 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)
అశుతోష్ శర్మ– రూ.3.8 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
క్వింటన్ డికాక్– రూ.3.6 కోట్లు (కేకేఆర్)
మిచెల్ మార్ష్– రూ.3.4 కోట్లు (లక్నో సూపర్ జెయింట్స్)
రాహుల్ త్రిపాఠి– రూ.3.4 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)
రాహుల్ చహర్– రూ.3.2 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
అభినవ్ మనోహర్– రూ.3.2 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
ఆడమ్ జంపా– రూ.2.4 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
ఐడెన్ మార్క్రమ్– రూ.2 కోట్లు (లక్నో సూపర్ జెయింట్స్)
రహ్మానుల్లా గుర్బాజ్– రూ.2 కోట్లు (కేకేఆర్)
మహిపాల్ లోమ్రోర్– రూ.1.7 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
హర్ ప్రీత్ బ్రార్– రూ.1.5 కోట్లు (పంజాబ్ కింగ్స్)
విజయ్ శంకర్– రూ.1.2 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)



# మీ వాహనాలపై ఆ స్టిక్కర్లు ఉన్నాయా? ఇక జైలుకే!



చాలా మంది వాహనాలపై రకరకాల స్టిక్కర్లు ఉంటాయి. కార్లు, బైకులు, ఆటోలు ఇంకా ఇతర వాహనాలు ఏమి కొన్నా కానీ వాటిపై అనేక రకాల స్టిక్కర్లు అంటించుకొని తిరుగుతూ ఉంటారు. అయితే కొన్ని రకాల స్టిక్కర్లు అంటించుకుంటే మాత్రం ఇక శిక్షలు తప్పవు. ఇంతకీ ఆ స్టిక్కర్లు ఏంటి? పూర్తి వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం.

మనలో చాలా మంది కూడా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ, ఎమ్మెల్యే అని అనాధికారిక స్టిక్కర్లు తమ వాహనాలపై అతికించుకుంటారు. ఇలాంటి స్టిక్కర్లు అతికించుకొని ఉంటే కచ్చితంగా తీసి వేయండి. ఎందుకంటే ఇవి ఉంటే క్రిమినల్ కేసులు తప్పవని అంటున్నారు ట్రాఫిక్ పోలీసులు.. కొంతమది ఈ స్టిక్కర్లను అతికించుకొని చెడ్డ పనులకు పాల్పడుతున్నారని అధికారులు గుర్తించారు.అందుకే ఇలాంటి వారిపై ఫోకస్ పెట్టారు. ఎవరైనా ఎమ్మెల్యే ఆన్ డ్యూటీతో ఉన్నటువంటి స్టిక్కర్లు అతికించుకొని తిరుగుతుంటే వారిపై ఎంవీ ఆక్ట్ ప్రకారం ఇకపై కేసులు పెట్టనున్నారు. ఇలా అనధికారిక స్టిక్కర్లు అంటించుకొని వాహనాలు నడిపితే కచ్చితంగా ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేయనున్నారు. గతంలో కొంతమంది వాహన యజమానులు ప్రభుత్వ ఉద్యోగులకు కార్లను అద్దెకు ఇచ్చేవారు. అయితే ఆ కార్లపై ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని స్టిక్కర్లు అతికించే వారు. ప్రస్తుతం వారికి కార్లని అద్దెకు ఇవ్వకపోయినా అదే స్టిక్కర్ అతికించుకొని కార్లను నడుపుతున్నారు. కారుపై గవర్నమెంట్ ఆన్ డ్యూటీ స్టిక్కర్లు పెట్టుకొని ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన ఉల్లంఘన కిందకు వస్తుందని ట్రాఫిక్ ఉన్నతాధికారులు వార్నింగ్ ఇస్తున్నారు. రీసెంట్ గా హైదరాబాద్‌లోని సంతోష్ నగర్ పరిధిలో ఎమ్మెల్యే స్టిక్కర్‌తో ఓ కాస్ట్ లీ కారును ట్రాఫిక్ పోలీసులు చెక్ చేశారు. ఆ కారు లోపల ఏకంగా సైరన్ కూడా ఉంది. ఆ కారులో ఎమ్మెల్యే గాని ఆయన కుటుంబం సభ్యులు కానీ ఎవరూ లేరు. దీంతో పోలీసులు ఎంక్వైరీ చేయగా వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారని తేలింది. ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించి చెడ్డ పనులు చేయడం, అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఉండడంతో ఆ కార్ యజమానిపై కేసు ఫైల్ చేశారు. ఇక నుంచి వాహనాలపై ఇలాంటి స్టిక్కర్లు ఉంటే మోటరు వెహికల్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా ఫిల్ చేస్తామని ట్రాఫిక్ ఉన్నత అధికారులు వార్నింగ్ ఇస్తున్నారు. కాబట్టి ఇలాంటి స్టికార్లు మీ వాహనాలకు ఉంటే కచ్చితంగా తీసేయండి. జాగ్రత్తగా ఉండండి.

## సజ్జల భార్గవరెడ్డి సహా 16 మందికి పోలీసుల నోటీసులు

సోషల్ మీడియాలో తమ నేతలపై అసభ్య, అభ్యంతకర పోస్టులను కూటమి ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించడంలేదు. ఈ క్రమంలో వైసీపీ సోషల్ మీడియా వింగ్ రాష్ట్రస్థాయి నేతలు సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిలకు పోలీసులు 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. రేపు (నవంబరు 25) విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వీరితో పాటు మరో 15 మందికి కూడా నోటీసులు ఇచ్చారు.

విజయవాడలో సజ్జల భార్గవరెడ్డి ఇంటికి వెళ్లిన పోలీసులు... భార్గవరెడ్డి అక్కడ లేకపోవడంతో అతని తల్లికి నోటీసులు అందించారు. అర్జున్ రెడ్డి కూడా నివాసంలో లేకపోవడంతో నోటీసులు ఇంటికి అంటించారు.

కాగా, సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డి దేశం విడిచి వెళ్లకుండా, ఇద్దరిపైనా ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

ఇటీవల కడప పోలీసులు వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డిని అరెస్ట్ చేయడం తెలిసిందే. అతడిచ్చిన వాంగ్మూలం ఆధారంగానే సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిలకు తాజాగా నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తోంది.

## తెలుగు సినీ ప్రేక్షకులకు ఈరోజు చిరస్మరణీయ దినం: నారా భువనేశ్వరి

విశ్వవిఖ్యాత నట సౌర్వభౌముడు, తెలుగు ఖ్యాతిని నలు దిశలకు చాటిన మహానటుడు నందమూరి తారక రామారావు నట ప్రస్థానానికి నేటితో 75 ఏళ్లు నిండాయి. ఈ నేపథ్యంలో, ఎన్టీఆర్ కుమార్తె, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి స్పందించారు. ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగు సినీ ప్రేక్షకులకు నేడు చిరస్మరణీయ దినం అని పేర్కొన్నారు.

75 ఏళ్ల కిందట సరిగ్గా ఇదే రోజు... 1949 నవంబరు 24న నాన్న గారు మొట్టమొదటిసారిగా వెండితెరపై కనిపించిన 'మనదేశం' సినిమా విడుదలైందని నారా భువనేశ్వరి వెల్లడించారు. విశ్వ విఖ్యాత నటసార్వభౌమునికి ఇది సినీ వజ్రోత్సవం అని అభివర్ణించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ట్వీట్ చేశారు.

మనదేశం చిత్రంలో ఎన్టీఆర్ పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ పాత్ర పోషించారని తెలిపారు. ఇది ఎన్టీఆర్ సినీ ప్రస్థానానికి నాంది మాత్రమే కాదని, మరో మాటలో చెప్పాలంటే తెలుగు సినీ చరిత్రలో ఒక స్వర్ణ శకం మొదలైందని భువనేశ్వరి వివరించారు.

"ఎన్టీఆర్ సినీ ప్రయాణం, ఆయన నటనా విశ్వరూపం తలచుకుంటుంటే ఒక కూతురిగానే కాకుండా, ఒక తెలుగు వ్యక్తిగా నేను ఎంతో గర్విస్తాను. ముఖ్యంగా, నాన్న గారు పోషించిన పౌరాణిక చిత్రాల పాత్రలను తలచుకుంటే... తమ రూపాలను ప్రజలకు చూపించమని ఆ దేవుళ్లే ఆయనను ఆశీర్వదించి భూమ్మీదకు పంపారేమో అనిపించి ఒళ్లు పులకరిస్తోంది. తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ను కారణజన్ముడు అన్నది కూడా అందుకేనేమో!" అని వివరించారు.

అంతేకాదు, మనదేశం చిత్రంలో ఎన్టీఆర్ పోలీస్ యూనిఫాంలో ఉన్న ఫొటోను కూడా నారా భువనేశ్వరి పంచుకున్నారు.

## కూటమి సర్కార్‌పై వైసీపీ మాజీ మంత్రి అంబటి ఫైర్

ఏపీలో కూటమి సర్కార్ పై వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కీలక నాయకులపై సోషల్ మీడియాలో అసత్య పోస్టులు పెడుతున్నారని అంబటి ఆరోపించారు. తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయన ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్‌తో పాటు వైసీపీ నేతల కుటుంబాలపై ఐటీడీపీ అనే పేరుతో అసభ్య పోస్టులు పెడుతున్నారన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి మూడు రోజుల పాటు అనేక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవన్నారు. కానీ వైసీపీ క్యాడర్ పై మాత్రం 300 కేసులు నమోదు చేశారని చెప్పారు.

టీడీపీ నాయకుల చెప్పుచేతల్లో పోలీస్ వ్యవస్థ పని చేస్తున్నట్లు కనబడుతోందని మండిపడ్డారు. ఇలానే పోలీసులు వ్యవహరిస్తే తాము న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. తాము ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు ఎవరు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను విచారించిన ఎన్ హెచ్ఆర్ సీ

ఈ వివాదాన్ని సుమోటోగా స్వీకరించిన ఎన్ హెచ్ఆర్ సీ

ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో భూసేకరణ సభ హింసాత్మకంగా మారడం తెలిసిందే. రైతులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ పై దాడి చేశారు. దాంతో రైతులపై పోలీసు కేసులు నమోదు కాగా, అరెస్టయిన రైతులు ప్రస్తుతం సంగారెడ్డి జైలులో ఉన్నారు.

కాగా, ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్ సీ) సుమోటోగా తీసుకుంది. ఈ క్రమంలో, నేడు సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను కలిసిన ఎన్ హెచ్ఆర్ సీ ప్రతినిధులు విచారణ జరిపారు. ఈ విచారణ కొద్ది సేపటి కిందట ముగిసింది.

ఎన్ హెచ్ఆర్ సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేశ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులు, వికారాబాద్ జిల్లా అధికారులు ఈ విచారణలో పాలుపంచుకున్నారు. ఈ మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ దాదాపు 5 గంటల పాటు సాగింది. లగచర్ల కేసులో పూర్తి విచారణ చేపట్టాలని ఎన్ హెచ్ఆర్ సీ నిర్ణయించింది. ఈ విచారణ ఈ నెల 26 వరకు కొనసాగనుంది.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విక్రయించి మద్దతు ధర పొం దాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పీలు సూర్య ప్రతాప్‌గౌడ్, సీఈవో సిరా జ్, ఏపీఎం అరుణ, సింగిల్విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు, డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ సర్పంచులు వి.సత్యం, విష్ణు వర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు దండు నరసింహ, రవికుమార్, బద్యనాయక్ ఉన్నారు.

## ఐపీఎల్ వేలంలో సరైనోడ్ని కొనుగోలు చేసిన సన్ రైజర్స్


**సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా ఐపీఎల్ మెగా ఆక్షన్**

**మహ్మద్ షమీని సొంతం చేసుకున్న సన్ రైజర్స్**

**షమీని రూ.10 కోట్లతో కొనుగోలు చేసిన హైదరాబాద్ ఫ్రాంచైజీ**

సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఐపీఎల్ ఆటగాళ్ల వేలం అత్యంత ఆసక్తికరంగా కొనసాగుతోంది. వేలం ప్రారంభమైన కొన్ని గంటల్లోనే అత్యధిక ధర రికార్డులు రెండు సార్లు బద్దలయ్యాయి. శ్రేయాస్ అయ్యర్ ను రూ.26.75 కోట్లకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేయగా... కాసేపటికే రిషబ్ పంత్ ను రూ.27 కోట్లతో లక్నో సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది.

ఇక, సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ఈ వేలంలో నికార్సయిన పేస్ బౌలర్ ను సొంతం చేసుకుంది. బుల్లెట్ బంతులతో వికెట్లు తీసే మహ్మద్ షమీని రూ.10 కోట్లకు కొనుగోలు చేసింది. షమీ గత సీజన్ లో గుజరాత్ టైటాన్స్ కు ప్రాతినిధ్యం వహించాడు. ఇటీవల అతడిని గుజరాత్ ఫ్రాంచైజీ విడుదల చేసింది. వేలానికి వచ్చిన షమీని... సన్ రైజర్స్ యాజమాన్యం పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసింది. షమీ కనీస ధర రూ.2 కోట్లు కాగా, అతడి కోసం ఇతర ఫ్రాంచైజీలు ఏమంత పోటీపడలేదు. చివరికి ఎస్ఆర్ హెచ్ షమీని రూ.10 కోట్లతో లాక్ చేసింది.




# సంగమేశ్వరంలో కార్తీక సందడి

## -భక్తులతో కిక్కిరిసిన సంగమేశ్వరం



**కొత్తపల్లి: నవంబర్ 24పల్లె వెలుగు న్యూస్** పవిత్ర పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరంలో భక్తుల పూజాకార్యక్రమాలతో కార్తీక సందడి నెలకొంది. ఆదివారం కావడంతో భక్తులు, సందర్శకుల తాకిడి ఎక్కువైంది. ముందుగా ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ కృష్ణాజాలలో ఎగువపుష్కర ఘాట్ వద్ద సూర్యవందం నిర్వహించారు. అదేవిదంగా ఉమామహేశ్వరాలయంలో లలితాదేవి అమ్మవారికి, శివలింగానికి అభిషేకాలు, పూజాక్రతువులు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కృష్ణాజలాలలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి భక్తితో లలితాదేవికి పూజలు చేసుకొన్నారు. అదేవిధంగా గుంటురు నుంచి వచ్చిన భక్తులు శివలింగానికి కృష్ణాజలాలతో అభిషేకం, లలితాదేవి అమ్మవారి మంగళహారతి వంటి విశేషపూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగాణంలోని ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు చేసుకున్నారు. సంగమేశ్వరంకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలనుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొనడంతో రద్దీ పెరిగి పోయింది.

## లిటిల్ ఏంజల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**వెలుగోడు నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** వెలుగోడు పట్టణానికి చెందిన లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు ప్రొద్దుటూరు నందు నిర్వహించబడిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల నందు అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ పథకాలు సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్ తెలిపారు ఆదివారం ఆయన మాట్లాడుతూ నాగ జస్వంత్ రెడ్డి 80 కేజీల కేటగిరి నందు మొదటి స్థానం, ఎస్ ఇర్ఫాన్ 65 కేజీల కేటగిరి నందు రెండవ స్థానం, ఎస్ విలియం కేరి 50 కేజీల కేటగిరి నందు మూడో స్థానం, ఎస్ తేజస్ గౌడ్ 45 కేజీల కేటగిరి నందు మూడో స్థానం సాధించారని అన్నారు. జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులను అందుకు కృషి చేసిన మాస్టర్ జయచంద్ర గౌడ్ ఏవో శ్రీమతి అప్పియ ప్రశాంత ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా లిటిల్ ఏంజెల్స్ కరాటే అకాడమీ నందు శిక్షణ పొందిన డిపోల్ పాఠశాల విద్యార్థులు జెడ్ సృజన్ కుమార్,సాయి చరణ్ మొదటి స్థానం సాధించారని తెలిపారు.




## పూదోట మఠంలో పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు.



**బేతంచెర్ల నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణం నందున్న శ్రీ పూదోట లింగావ దూత స్వామి వారి ఆశ్రమం ( పూదోట మఠం ) లోపుట్ట పర్తి సాయిబాబా జన్మ దిన వేడుకలు మఠం ముఖ్య నిర్వాహకులు గుండా గోపాల్, ఈశ్వర ప్రసాద్, సుధారాణి ఆధ్వర్యంలో ఘనంగా శనివారం రాత్రి నిర్వహించడం జరిగింది. పూదోట మఠం కమిటి మరియు భక్త బృందం వారు సాయిబాబా చిత్ర పటానికి పూలమాలలు వేశారు. సాయి బాబా భక్తిగీతాలతో పూదోట మఠం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది.అధిక సంఖ్యలో మహిళలు హాజరై పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులను పూదోట ఆశ్రమం నిర్వాహకులు పంపిణీ చేయడం జరిగింది.



## శ్రీ మఠంలో రాష్ట మెడికల్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి



**మంత్రాలయం, న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఆదివారం రాష్ట్ర మెడికల్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎ. గణపతి రావు కుటుంబ సమేతంగా వచ్చారు. వీరితో పాటు కర్నూలు జిల్లా ఏఓ అరుణ వచ్చారు. వారికి ఎన్ హెచ్ ఎం శర్మ, కల్లుదేవకుంట మెడికల్ అధికార్లు డాక్టర్ గోవిందమ్మ, భావన సురేష్ స్వాగతం పలికారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వైద్య బృందం నీలకంఠ రాజు, పీరానాయక్ పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో అన్ని సబ్ డివిజన్ లలో ఏకకాలంలో కార్డన్ సెర్చ్





## -అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో పోలీస్ జాగిలంతో విస్తృత సోదాలు

## -నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 24 .పల్లె వెలుగు న్యూస్):**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచి జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్లలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో బృందాలుగా ఏర్పడి అనుమానిత ప్రాంతాలలో మరియు అనుమానిత వ్యక్తుల ఇళ్లలో పోలీస్ జాగిలంతో ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన ప్రదేశాలు

డోన్ సబ్ డివిజన్ లోని రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బూర్గుల గ్రామం. నంద్యాల సబ్ డివిజన్ మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారామపురం గ్రామం.ఆత్మకూరు సబ్ డివిజన్ జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని తూడిచర్ల గ్రామం.ఆళ్లగడ్డ సబ్ డివిజన్ కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గల చింతలపల్లి గ్రామం. ఈ కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నందు సరైన ధ్రువపత్రాలు లేని 17 మోటర్ సైకిళ్లను సీజ్ చేయడంతో పాటు నాటు సారాయిని సీజ్ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.





# బలిజ సంఘీయుల కార్తీకమాస వనభోజన మహోత్సవాలను దిగ్విజయంగా వైభవపేతంగా జరపాలి!







**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక బాల అకాడమీ ప్రాంగణం నందు బలిజవంశీయుల కార్తీకమాస వనభోజన మహోత్సవ ఆహ్వాన సంఘం, నంద్యాల వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 1వ తేదీ ఆదివారం స్థానిక మూలమటం భీమలింగేశ్వర దేవస్థాన ప్రాంగణం నందు జరుప తలపెట్టిన బలిజవంశీయుల కార్తీకమాస వనభోజన మహోత్సవ సన్నాహక సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పెద్దలు, ఆహ్వాన సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం కార్తీక వనభోజనాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో సంఘీయులందరూ ప్రతి బలిజ కుటుంబం నుండి సకుటం సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొనవలసిందిగా ప్రార్థిస్తూ ఈ కార్యక్రమంలో జబర్దస్త కళాకారులు అదుర్స్ ఆనంద్ మరియు వారి మిత్ర బృందం పాల్గొని మిమ్మలను వారి జోక్స్,స్కిట్స్, డాన్స్ లతో అలరిస్తారని అలాగే ప్రతి 20 నిమిషాల కార్యక్రమం ముగుయు వరకు 10 కూపన్స్ డిప్ తీయడం జరుగుతుందని అలాగే బలిజ సంఘీయుల పిల్లలు వారి యొక్క నైపుణ్యాలను ప్రదర్శించుటకు ఇది ఒక వేదిక అని పిల్లలు తమ వివిధ టాలెంట్ డాన్స్, మిమిక్రీ ప్రదర్శించి గిఫ్ట్ లు తీసుకోవలసినదిగా కోరడమైనది. బలిజ కుల పెద్దలు అందరూ ఈ కార్యక్రమములో పాల్గొంటారని వారి యొక్క సందేశాలు వినిపిస్తారని వారిని ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించటం జరుగుతుందని తెలిపారు. బలిజ కుల బంధువులందరికి ఏ చిన్న లోటుపాట్లు లేకుండా ఎంతో శ్రమకోర్చి ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆహ్వాన సంఘం సభ్యులు తెలియజేసారు. పై కార్యక్రమములో పసుపులేటి.నారాయణ, తోట. ధనుంజయుడు, పడకండ్ల. సుబ్రహ్మణ్యం,ఎం.జి.వి. రవీంద్రనాథ్, గిద్దేటి.వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి. శ్రీనివాసులు, తోటరామయ్య (రిటైర్డ్ లెక్చరర్ )వై.వి. కృష్ణయ్య,చలం బాబు, దండె.దస్తగిరి,దండె. శ్రీనివాసులు,దేవశం.గిరిబాబు, ఆర్. జి. మహేష్, కొమ్మా.శ్రీహరి పి. సుధాకర్,మెగా. నాగరాజు, పసుపులేటి. జనార్దన్, పసుపులేటి. పృథ్వి,పల్లె. భీమశంకర్, మిడత. పురుషోత్తం,మిడత. మురళి, తోట. భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం








## -ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి కొండంత అండ

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 24. పల్లె వెలుగు న్యూస్ ):**ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.12 లక్షల 30 వేల రూపాయలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ఆదేశాల మేరకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మార్కెడ్ సభ్యులు తులసి రెడ్డి చేతుల మీదుగా 16 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ , తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారన్నారు . కష్టాల్లో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ఆర్థిక భరోసాను ఇచ్చారని పేర్కొన్నారు. ఆరోగ్య వంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం సాధ్యమన్నారు. కుటుంబం ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబ సభ్యులందరూ ఆనందంగా ఉంటారని కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం చెందుతుందన్నారు. పేదలకు కష్టం వచ్చినప్పుడు వారికి అన్నీ విధాలుగా ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని గుర్తు చేశారు. అనారోగ్యానికి గురై కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఆసుపత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను ప్రస్తుతం నెరవేర్చారని తెలిపారు .మనిషి సంపూర్ణంగా కోలుకోవాలని వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలన్నదే ఈ కూటమి ప్రభుత్వం ఆశయం అన్నారు. అలాంటి కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక భరోసాను ఇస్తున్నారని తెలిపారు. అనంతరం నంద్యాల నియోజకవర్గం లోని 16 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జైనాబి , శ్రీదేవి , మిద్దె చిన్న హుసేని , కామిని మల్లికార్జున , మంజుల సుబ్బరాయుడు , షేక్ మున్న , సాయిరాం , నాగరత్నమ్మ మరియు టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాల ఎంపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్ ):**ప్రజల సమస్యలు విని వాటిలో ఫోన్ ద్వారా అయ్యేవాటిని అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం, మరికొన్ని దరఖాస్తులు ఆయా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చెప్పారు. ఆదివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో ప్రజల సమస్యలు పరిష్కరించాలన్న ప్రజా ధర్బార్ నిర్వహించాలని నిర్ణయం ఎంపీ శబరి తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. నాలుగు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలందరి నుంచి వినతులు తీసుకొని ఆయా శాఖల అధికారులకు ఎంపీ ద్వారా అందజేసి వాటిని పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు తమ సమస్యలు వినతి పత్రం ద్వారా నంద్యాల ఎంపీ కార్యాలయంలో త్వరలో జరిగే (గ్రీవెన్స్ ) ప్రజాదర్బార్ లో అందించవచ్చని, వాటి పరిస్కారం కోసం ఎంపీ శబరి పనిచేస్తారని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్ పి టీ సీ నాగేశ్వరావు, కోడూరు సంజీవరెడ్డి, అజయ్, గణపం పుల్లారెడ్డి, 32 వార్డు టీడీపీ ఇంచార్జి కొండబోయిన శ్రీనివాస్ రావు, రైల్వే బోర్డు సలహా కమిటీ సభ్యుడు శ్రీనివాసయాదవ్, రవిబాబు, నాగేశ్వరరెడ్డి, గోరుకల్లు ఎరుకలయ్య నేరవాడ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# ఉత్సాహంగా ఉల్లాసంగా జర్నలిస్ట్ క్రీడలు

## ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** నిత్యం వార్తలు సేకరణలో తల మునుకలై ఉండే జర్నలిస్టులు తిరుపతి కేంద్రంగా జరిగిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రికెట్ మ్యాచ్ లో జర్నలిస్టులందరూ ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. తిరుపతి అగ్రికల్చరల్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ మ్యాచ్ పోటీలు ప్రారంభానికి తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర నలుమూలల నుంచి అన్ని ఉమ్మడి జిల్లాల నుంచి విచ్చేసిన స్పోర్ట్స్ జర్నలిస్టులు ప్రతి ఒక్కరిని పేరు పేరున పరిచయం చేసుకున్నారు. సాయి సుధా మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అదినేత్రి డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో బిజీగా ఉండే పాత్రికేయులు, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కోసం తరచూ క్రీడ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడల వలన ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. కోస్తా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జట్టుల మధ్య రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి. రాయలసీమ జట్టు పై ఫైనల్ లో విజయం సాధించిన ఉత్తరాంధ్ర జట్టు శ్రీవారి కప్పు ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. క్రీడల ముగింపు కార్యక్రమానికి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సుకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు గౌరవ నాయకులు బొల్ల సతీష్, ఓబులం ప్రసాద్, వేణుగోపాలరావు, తలారి రెడ్డప్ప, తలారి నాగలింగస్వామి, ప్రకాష్, సురేంద్ర, అబ్దుల్ బాయ్, అజయ్ ఇండియన్, నాగవర్ధన్, విజయ్, జగదీష్, పద్మనాభం, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సుమారు 60 మంది స్పోర్ట్స్ జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం రాళ్లపల్లి అతిథి గృహంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులుగా ఓబులం ప్రసాద్ (కర్నూలుజిల్లా )ప్రధాన కార్యదర్శిగా కొంక్యాన వేణుగోపాల్ (శ్రీకాకుళం) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సతీష్ బాబు ( విజయవాడ) రాష్ట్ర ట్రెజరర్ తలారి రెడ్డప్ప (తిరుపతి) గౌరవ సలహాదారులుగా అజయ్ ఇండియన్ (గుంటూరు) ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు త్వరలోనే రాష్ట్ర విస్తృత కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.




## పురాతన ముచ్చట్ల క్షేత్రం లో కార్తీక పూజలు.





**బేతంచెర్ల నవంబర్ 24పల్లె వెలుగు న్యూస్ .** ముక్కోటి దేవతలు భువి నుండి దివికి దిగివచ్చి శ్రీ ముచ్చట్ల క్షేత్రం నందుశ్రీ భ్రమరాంభ మల్లిఖార్జునలను పూజించి శివ లింగంను ప్రతిష్టించి పూజలు చేశారని,శివాలయం ప్రక్కనే ఉన్న కోనేరులో దేవతలు స్నానాలు ఆచరించి, ముచ్చటించుకున్న ఈ ప్రాంతమే ముచ్చట్లగా ప్రసిద్ధి చెందిందని ప్రజల విశ్వాసం.ఎంతో చారిత్రాత్మక చరిత్ర కలిగిన శ్రీ ముచ్చట్ల దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు శివనామ స్మరణం చేస్తూ శివలింగానికి పూజలు నిర్వహించడం జరుగుతుంది.బేతంచెర్ల మండలం హనుమంత రాయుని కొట్టాల స్టేజినుండి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముచ్చట్ల క్షేత్రానికి,కార్తీక మాసం మూడవ శనివారం నాడు ముచ్చట్ల ఆలయాన్ని అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు కదలి వచ్చి పూజలు చేసి,దేవాలయం లో కార్తీకదీపాలు వెలిగించారు. శ్రీ ముచ్చట్ల దేవస్థానం పూజారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అర్చన స్వాములు వేద మంత్రోచ్ఛరణములతో పూజలు నిర్వహించారు. ఆలయ పరిసర చుట్టు పక్కల ఉన్న వానరులకు భజన కృష్ణయ్య బేతంచెర్ల నుండి రోజూ వివిధ రకాల పండ్లు అందజేస్తుంటారు. శివ మాలాదారులు ముచ్చట్ల మల్లిఖార్జున స్వామికి కార్తీక మాసం, అక్కడే ఉండి శివ నామ స్మరణం జపిస్తూ పూజలు చేస్తారు.

## ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సర్వీసెస్ ఇన్స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జాయింట్ సెక్రటరీ గా ఎంపికైన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్**...ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సర్వీసెస్ ఇన్స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జాయింట్ సెక్రటరీ గా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిక అయ్యారు.. ఆదివారం నిర్వహించిన స్పెషల్ జనరల్ బాడీ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సర్వీసెస్ ఇన్స్టిట్యూట్ కొత్త ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటుకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహించి కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు..ఈ సందర్భంగా కమిటీ జాయింట్ సెక్రటరీ గా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపికైనట్లు ప్రకటించారు..

## జాతీయ స్థాయికి మహానంది మోడల్ స్కూల్ ప్రాజెక్టులు ఎంపిక



**మహానంది నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** పర్యావరణం మరియు సమాజం పట్ల సున్నితత్వంతో కూడిన ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించడం కొరకు మరియు యువ విద్యార్థులను మార్పుకు ఏజెంట్లుగా మారడానికి విప్రో ఎర్థియన్ పేరుతో నిర్వహించబడ్డ ప్రాజెక్టులకు తిమ్మాపురం మోడల్ స్కూల్ కు చెందిన సుస్థిరత-జీవ వైవిధ్యం,సుస్థిరత-వ్యర్థాల నిర్వహణ శీర్షికలతో రెండు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాయని ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలనుండి 500 ప్రోజెక్టుల వరకు రాగా అందులోనుండి వివిధరాష్ట్రాలకు చెందిన 80 ప్రోజెక్టులను జాతీయ స్థాయికి ఎంపిక చేయగా తమ పాఠశాల నుండి ఏకంగా రెండు ప్రాజెక్టులు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.ప్రాజెక్టుల జాతీయ స్థాయి ఎంపికకు ఎంతో కృషి చేసిన గైడ్ టీచర్స్ అసిఫా భాను శైలజ మరియు శ్రీకళ లతో పాటు విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అభినందించారు.జనవరి మాసంలో జాతీయ స్థాయిలో ఎంపిక కానున్న తుది 40 ప్రాజెక్టులలో కూడా స్థానం దక్కుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దాతృత్వం చాటుకున్న వెంకటేశ్వర మైన్స్ అండ్ మినరల్స్ యాజమాన్యం అంబటి వెంకట సుబ్బారెడ్డి





**బనగానపల్లె. నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యాగంటి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న చౌడేశ్వరి మాత దేవి ఆలయానికి రూ.316000 రూపాయలు రాష్ట్ర, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా విరాళం అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని ప్రముఖ పారిశ్రామికవేత్త వెంకటేశ్వర మైన్స్ అండ్ మినరల్స్ అధినేత అంబటి వెంకట సుబ్బారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన బనగానపల్లె మండలంలోని యాగంటి పల్లె గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణం జరుగుతుందని గతంలో నేను కూడా ఈ గ్రామంలోనే జీవనం సాగించడం జరిగిందని నా వంతుగా నా గ్రామంలో విరాళం ఇవ్వడం జరిగిందని అలాగే చౌడేశ్వరి మాత ఆసిస్సులు అందరి పై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాగంటిపల్లి ఉపసర్పంచ్ బండి మౌలి ఈశ్వర్ రెడ్డి,కొలిమిగుండ్ల రామేశ్వర్ రెడ్డి, సోముల మహేశ్వర రెడ్డి, బండి వెంకటరామిరెడ్డి, ప్రతాపరెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు అంతరాయంతో నిలిచిపోయిన ఎత్తిపోతల నీటి విడుదల



**కొత్తపల్లి : నవంబర్ 24పల్లె వెలుగు న్యూస్** మండలంలోని ముసలిమడుగు గ్రామం శివారులో ఉన్నా సంగమేశ్వరం ఎత్తిపోతల పథకానికి శనివారం సాయంత్రం నుంచి విద్యుత్తు సరఫరా లేకపోవడంతో నీటి విడుదల ఆగిపోయింది. దింతో రైతులు కొంత మంది సేద్యం చేసి విత్తనాలు వేసుకునేందుకు నీరు పెడుతుండడంతో నీటి సరఫరా మధ్యలోనే నిలిచిపోవడంతో పంటలు ఎలా సాగుకు విత్తనాలు ఎలా వేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు. మరికొంతమంది బెట్ట పోతున్న పంటలకు నీరు పెడుతున్న సరైన సమయంలో నీటి విడుదలకు అంతరాయం వస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు నిర్లక్ష్యంతోనే ఎత్తిపోతల పథకానికి విద్యుత్తు సరఫరా ఆగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## వీరశైవులు అన్ని రంగాల్లో సంఘటితం కావాలి





**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** ):వీరశైవులు అందరూ సంఘితం కావాలని ఆ సంఘం అధ్యక్షుడు నాగరాజు, డిప్యూటీ ఎమ్మార్వో రవీంద్ర ప్రసాద్, శశిభూషణ సిద్ధాంతి అన్నారు. ఆదివారం పట్టణంలోని బ్రహ్మానందం ఈశ్వర స్వామి ఆలయంలో వీరశైవుల వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరశైవులు ఐక్యమంగా పోరాడి సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. ప్రముఖ శైవ క్షేత్రాలైన శ్రీశైలం మహానంది క్షేత్రాలకు చైర్మన్లుగా బోర్డు మెంబర్లుగా వీరశైవులను నిర్మించేందుకు కృషి చేయాలి అన్నారు. మహాత్మ బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శరణ్ హరీష్, పెద్ద వీరప్ప, శ్రీనివాసులు, కిషోర్, పాల్గొన్నారు

## రాష్ట్రంలో బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి

### జాతీయ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర నాయకులు సురేంద్ర నాయుడు



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్.** .రాష్ట్రవ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల బిసి విద్యార్థులకు హాస్టల్ వసతి భోజన వసతి సరిగా లేకపోవడం వల్ల విద్యకు దూరమవుతున్నారని జాతీయ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర నాయకులు సురేంద్ర నాయుడు తెలిపారు కర్నూల్ నగరంలోని ఆదర్శ కాలేజీ ప్రాంగణంలో బిసి శంఖారావం కార్యక్రమానికి బీసీజాతీయ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర నాయకులు సురేంద్ర నాయుడు రాష్ట్రంలో బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మంత్రి సవితమ్మకు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఐపీఎల్ వేలంలో సరైనోడ్ని కొనుగోలు చేసిన సన్ రైజర్స్

సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఐపీఎల్ ఆటగాళ్ల వేలం అత్యంత ఆసక్తికరంగా కొనసాగుతోంది. వేలం ప్రారంభమైన కొన్ని గంటల్లోనే అత్యధిక ధర రికార్డులు రెండు సార్లు బద్దలయ్యాయి. శ్రేయాస్ అయ్యర్ ను రూ.26.75 కోట్లకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేయగా... కాసేపటికే రిషబ్ పంత్ ను రూ.27 కోట్లతో లక్నో సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది.

## నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా వినతుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ఐ.ఎ.ఎస్



**నంద్యాల బ్యూరోచీ- నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్** ఈ నెల 25వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 25వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కమెడియన్ అలీకి ఊహించని షాక్. అక్రమ నిర్మాణాలపై నోటీసులు!

టాలీవుడ్ హాస్యనటుడు అలీకి ఊహించని షాక్ తగిలింది. ఆయన అక్రమ నిర్మాణాలపై అధికారులు నోటీసులు జారీ చేశారు.

తెలంగాణలోని వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలం ఎక్మామిడిలోని ఫామ్‌హౌస్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామ కార్యదర్శి శోభారాణి నోటీసులు ఇచ్చారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని అందులో పేర్కొన్నారు.

కాగా, ఈ నోటీసులపై అలీ తన తరఫు న్యాయవాది ద్వారా సమాధానం చెప్పేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. కావాలనే కొందరు తనపై కుట్రపూరితంగా ఇలా చేస్తున్నారని అలీ ఆరోపిస్తున్నట్టు సమాచారం. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అత్యంత భక్తి శ్రద్ధలతో విళక్కి పూజ,

### అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు పల్లకి సేవ



**ఆత్మకూరు నవంబర్ 24పల్లె వెలుగు న్యూస్** స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక మాసం బహుళ నవమి ఆదివారం పట్టణంలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి వారికి అత్యంత భక్తి శ్రద్ధలతో విళక్కి పూజలను నిర్వహించారు, ఆదివారం స్వామివారికి పెద్ద పూజలో భాగంగా ఉదయం 6 గంటల నుంచి గణపతి హెూమం గణపతి నవవిధ అభిషేకాలు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు 10 గంటలకు పట్టణంలో పల్లకిలో అలంకార శోభిత్తుడైన అయ్యప్ప స్వామి వారికి డీజే సౌండ్లు మధ్య స్వామియే శరణం అయ్యప్ప అంటూ భారీ ఊరేగింపును అయ్యప్ప స్వాములు నిర్వహించారు, పట్టణంలో పురవీధుల గుండా స్వామివారిని పల్లకిలో ఊరేగించి అయ్యప్ప స్వామి దేవాలయం చేరుకున్నారు, అలంకార శోభితుడైన అయ్యప్ప స్వామి వార్లకు సాయంత్రం 7,గంటలకు కన్నుల పండుగగా పడిపూజను మహా మంగళహారతి వేద స్వస్తి కార్యక్రమాలనునిర్వహించారు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన పెద్ద పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తు లు చేరుకొని అయ్యప్ప స్వామినిదర్శించుకొనిపుణితులయ్యారు రాత్రి పెద్ద పూజ కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికీ అల్పాహారం పంపిణీ చేశారు,,



# ఓటరుగా నమోదుకండి.. భవితను నిర్ణయించుకోండి

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** .ఓటరుగా నమోదు కావడం ఎంత ముఖ్యమో, దానిని బాధ్యతగా సద్వినియోగం చేసుకోవడం అంతే ముఖ్యమని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నరగపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ – 2025 లో భాగంగా ఆదివారం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్దనున్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జోహరపురం మున్సిపల్ స్కూళ్ళలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను కమిషనర్ పరిశీలించారు.



## తిరుమల గర్భగుడిలో నేటికీ నెయ్యి దీపాలే!

**తిరుమల:** మనసు నిండా భక్తి నింపుకొని ఆనంద నిలయంలో అడుగు పెట్టగానే భక్తులంతా దివ్యానుభూతికి లోనవుతారు. మరికొన్ని అడుగులు వేయగానే కాంతులీనే శ్రీనివాసుడు కనిపించేసరికి భక్తితో తన్మయత్వం చెందుతారు. జయవిజయుల దగ్గరకు చేరగానే తేజోవంతమైన శ్రీవారి మనోహర రూప దర్శనం చూసి ఆధ్యాత్మికానందంతో పరవశించిపోతారు. అంతా క్షణకాలమే! ఆ కాస్త సమయంలోనే శ్రీనివాసుడి మూలవిరాట్ స్వరూపం భక్తుల మదిలో ముద్రపడిపోతుంది. తిరుమలేశుడి రూపం అంత స్పష్టంగా కపించేలా చేస్తున్నది ఆధునిక విద్యుత్ వెలుగులు కాదు. కేవలం నెయ్యి దీపాలు. తరాలుగా ఈ నెయ్యి దీపాల వెలుగులోనే గర్భగుడిలోని వెంకటేశ్వరుని దర్శనం భక్తులకు కలుగుతోంది. తిరుమల ఆలయం (గర్భాలయం మినహా)లో ఒకప్పుడు వెలుగులు ప్రసరించేలా 24 దీపాలను వెలిగించేవారు. కాలానుగుణంగా ఆ నేతి దీపాల స్థానంలో కిరోసిన్, నూనె, తర్వాత విద్యుత్ వెలుగులు వచ్చాయి.

## ఉల్లిగడ్డల బస్తాలను దొంగిలించిన దుండగులు

**కొత్తపల్లి: నవంబర్ 24 (నంది పత్రిక)** రైతన్నలు కష్టపడి పండించిన ఉల్లిగడ్డల బస్తాలను దుండగులు దొంగిలించిన ఘటన లో ఆదివారం కేసు నమోదు అయిందని ఎస్సై కేశవ వెల్లడించారు వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామానికి చెందిన రాముడు %ం/శీ% వెంకట సుబ్బన్న అనే రైతు తను పండించిన పంటను తన కళ్లెందొడ్డిలో నిల్వ ఉంచిన 5 ఉల్లిగడ్డల సంచులను శనివారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకొని వెళ్లినారని, వాటి విలువ సుమారు 10,000/ రూపాయలు ఉంటుంది అని, రైతు వాపోయారు తనకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించాడు రాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చూస్తామన్నారు

# ఫీజుల కోసం విద్యార్థులను ఒత్తిడిచేస్తే చర్యలు తప్పవు

### ప్రైవేటు కళాశాలలకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్** .ఫీజులు చెల్లించలేదనే కారణంతో డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు హాజరుకాకుండా అడ్డు కోవడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు.విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకువచ్చే చర్యలు చేపడితే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు..

ఫీజు రీఇంబర్స్మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా కళాశాలల బ్యాంకు ఖాతాలకే జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు.. విద్యార్థులను ఇబ్బంది పెట్టవద్దని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించే ఎలాంటి చర్యలు కూడా చేపట్టకూడదని కలెక్టర్ కళాశాలల యాజమాన్యాలకు స్పష్టంచేశారు.



# రికవరీ సొమ్మును బాధితులకు అప్పగించిన కర్నూల్ 4వ పట్టణ పోలీసులు.



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ...ఓ కేసులో రికవరీ చేసిన సొమ్మును బాధితులకు అప్పగించామని కర్నూలు నాలుగో పట్టణ సీఐ మధుసూదన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం కర్నూల్ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ మధుసూదన్ గౌడ్ వివరాలు వెల్లడించారు. 6 తులాల బంగారు, 10 తులాల వెండి ఆభరణాలు, రూ.12 వేల నగదును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 21వ తేది, నంద్యాల జిల్లా, సున్నిపెంట గ్రామానికి చెందిన కాత రామిరెడ్డి, అతని భార్య సున్నిపెంట నుండి కర్నూలు ఒక వివాహ కార్యక్రమము కు హాజరు అయ్యి, తిరిగి సున్నిపెంట కు వెళ్తూ కర్నూలు బస్టాండ్ లో బస్సు ఎక్కగా, వారికి చెందిన ఒక బ్యాగ్ కర్నూలు బస్టాండ్ లో మర్చిపోయి వెళ్ళినాము అని, అందులో విలువైన బంగారు, వెండి అభారణములు కలవు అని కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ లో తెలియజే శారు.జిల్లా ఎస్పీ జి. బిందు మాదవ్ ఉత్తర్వుల మేరకు కర్నూలు నాల్గవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్, సిబ్బంది ని ప్రత్యేక బృందం గా ఏర్పాటు చేశారు. బ్యాగ్ కొరకు కర్నూలు బస్టాండ్ లో %జజుు% లను పరిశీలించి, ఫిర్యాదుదారుడి బ్యాగ్ ను 3 రోజులలో ట్రేస్ చేసి గుర్తించామన్నారు.

బాధితులు కాత రామిరెడ్డిని స్టేషన్ కు పిలిపించి సొమ్మును, నగదును అందజేశామన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కర్నూలు నాల్గవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్, ఎస్సై గోపీనాథ్ ,స్టేషన్ సిబ్బందిని కర్నూలు జిల్లా ఎస్పీ జి . బిందు మాధవ్ అభినందించారు.

# అందరూ సమన్వయంతో పనిచేయండి







### అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** . కోర్టు కానిస్టేబుళ్లు , పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో అడిషనల్ ఎస్పీ సమావేశం నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, జిల్లా కోర్టు కానిస్టేబుళ్లతో అడిషనల్ ఎస్పీ శ్రీ జి. హుస్సేన్ పీరా సమావేశం నిర్వహించారు. ఈ సంధ్బంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 14 వ తేదిన జరిగే లోక్ అదాలత్ లో అందరూ సమన్వయంతో బాగా పని చేయాలన్నారు. వీలైనంత వరకు ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు.

అధిక సంఖ్యలో కేసులు రాజీ కుదిరేలా న్యాయ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు.

ఎద్దైనా కేసులలో నిందితులను అరెస్టు చేసేటప్పుడు సుప్రీం కోర్టు, హైకోర్టుల నియమ, నిబంధనలు విధి, విధానాలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో సిఐలు ప్రసాద్, రామయ్య నాయుడు, పిపిలు మరియు కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులు కార్తీక వన భోజనంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ఆదివారం నారయణ స్కూల్ దగ్గరలో హిందుస్తాన్ నగర్ శ్రీ గాయత్రీ విశ్వకర్మ వీరభద్ర ఆలయం నందు నిర్వహించిన కర్నూలు నగర విశ్వబ్రాహ్మణులు కార్తీక వన భోజన ఆత్మీయ సమ్మేళన మునకు ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొనడం హాజరయ్యారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ బ్రా హ్మణులు అభివృద్ధి చెం దాలని ఆమె వారికి తెలియ జేశారు.కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేను సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో టీడీపి నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు, ఈశ్వరి మాత సేవా ట్రస్ట్ ఛైర్మన్ కె.పార్వతమ్మ. మరియు కర్నూలు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు, 37 వార్డు ఇన్చార్జి కె. క్రిష్ణవేణి మరియు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది...



# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు





### సీతారామపురంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన నంద్యాల డీఎస్పి శ్రీనివాస్ రెడ్డి

**మహానంది నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలం సీతారామపురం గ్రామంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల డీఎస్పీ శ్రీనివాస రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం కార్టన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనుమానిత పలు ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేరనివారణ,శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా అనుమానిత ఇళ్లల్లో,పోలీస్ జాగిలంతో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు.ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన,శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే,సమాచారాన్ని అందజేయాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్డెన్ సెర్చ్ లో నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి,మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి,బండి ఆత్మకూరు,గోస్పాడు ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# యుఎఫ్ఫం విమానం

**కేవలం 30 నిమిషాల్లో ఢిల్లీ నుండి అమెరికా చేరుకుంటుందిబీ**
**ధ్వని కంటే వేగంగా ప్రయాణించండి!**
**ఎలోన్ మస్క్%ఖఖీూ% ప్లేన్: ధ్వని వేగం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనది.**
**అయితే, మానవులు త్వరలో ధ్వని వేగంతో ప్రయాణించగలుగుతారు.**
**ఇది ఏ కల్పిత సినిమాలోని సన్నివేశం కాదు.**
**ఈ ఆలోచన నిజం కాబోతోంది.**

ఎలోన్ మస్క్ ఎప్పుడూ ఏదో ఒక పిచ్చి చేస్తూ ఉంటాడు. ఇప్పుడు ఎలోన్ మస్క్ సౌండ్ కంటే వేగంగా ప్రయాణించే %ఖఖీూ% ప్లేన్‌ని లాంచ్ చేయబోతున్నాడు. ఈ %ఖఖీూ% ప్లేన్ ద్వారా 15 గంటల ప్రయాణం కేవలం 30 నిమిషాల్లో పూర్తవుతుంది. అంటే కేవలం 30 నిమిషాల్లో ఢిల్లీ నుంచి అమెరికా చేరుకోవచ్చు.

యునిలాడ్ టెక్ నివేదిక ప్రకారం, ఎలోన్ మస్క్ %ఖఖీూ% ప్లేన్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. %ఖఖీూ% ప్లేన్ అనేది స్టార్‌షిప్ కింద నిర్మించిన ఒక రకమైన అంతరిక్ష నౌక. దీంతో దీని గుండా ప్రయాణం సాధారణ విమాన ప్రయాణంలా ఉండదు. ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్ పొలారిస్ డాన్ మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ కింద నేరుగా అంతరిక్షంలో నడిచే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్ట్‌తో, ఎలోన్ మస్క్ %ఖఖీూ% ప్లేన్‌ను ప్రారంభించబోతున్నాడు. కొన్ని గంటలపాటు ప్రయాణించే విమానం కొన్ని నిమిషాల్లో పూర్తవుతుంది. ఎలోన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసిన 395 అడుగుల అంతరిక్ష నౌకను నిర్మించింది. వాస్తవానికి, ఉక్కుతో తయారు చేయబడినందున, ఇది చాలా తేలికగా ఉంటుంది. దీనివల్ల విమాన ప్రయాణం వేగవంతం అవుతుంది.లాస్ ఏంజిల్స్ నుంచి టొరంటో వరకు 4,061 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 24 నిమిషాల్లో పూర్తి చేయనున్నారు. ఈ దూరాన్ని విమానంలో చేరుకోవడానికి




4.40 గంటల కంటే ఎక్కువ సమయం పడుతుంది. అదేవిధంగా లండన్ నుంచి న్యూయార్క్ వరకు ఉన్న 5,567 కి.మీ దూరాన్ని కేవలం 29 నిమిషాల్లోనే అధిగమించవచ్చు. ఈ దూరాన్ని విమానంలో చేరుకోవడానికి ప్రస్తుతం 8 గంటల కంటే ఎక్కువ సమయం పడుతుంది. ఢిల్లీ నుండి శాన్ ఫ్రాన్సిస్కో వరకు 12,341 కి.మీ దూరం ప్రయాణించడానికి ప్రస్తుతం విమానంలో 15.35 గంటలు పడుతుంది. అయితే, ఇప్పుడు ఈ దూరాన్ని కేవలం 30 నిమిషాల్లోనే అధిగమించవచ్చు. అలాగే, న్యూయార్క్ నుండి షాంఘైకి 11,858 కి.మీ దూరం ప్రయాణించడానికి ప్రస్తుతం 14.50 గంటల సమయం పడుతుంది. ఇప్పుడు ఈ దూరాన్ని కేవలం 39 నిమిషాల్లో అధిగమించే అవకాశం ఉంది.

# విద్యార్థుల నుండి అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల జిల్లా బ్యూరో:- నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలు, డిగ్రీ కాలేజీలు, ఐటిఐ, పాలిటెక్నిక్ ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు మరియు ఇతర వృత్తి విద్యా కోర్సు కళాశాలల్లో విద్యార్థుల నుంచి అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు రుసుములు చెల్లించలేదనే కారణంతో హాల్ టికెట్లు జారీ చేయకపోయినా, ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇవ్వకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జ్ఞానభూమి పోర్టల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి పీజు రీయింబర్స్మెంట్, మెస్ చార్జీలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని కలెక్టర్ వివరించారు. హాల్ టికెట్టు ఇవ్వకపోయినా, ధ్రువపత్రాలు జారీ చేయకపోయినా కలెక్టర్ కార్యాలయములోని కమాండ్ కంట్రోల్ కోఆర్డినేషన్ సెంటర్ ఫోన్ నెంబర్లకు (08514-293903, 08514-293908) ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





# మహానందిలో భక్తజన సందడి

**మహానంది నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్** కార్తీక మాసం,ఆదివారం సెలవుదినం కావడంతో మహానంది ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక,మహారాష్ట్ర,తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహానందికి తరలివచ్చారు.శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు.భక్తులు కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించారు.ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏఈఓ మధు,ఆలయ సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్లు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.






# పల్లకీ సేవ



**శ్రీశైలం నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** )లోకకల్యాణంకోసం దేవస్థానం రాత్రి శ్రీ స్వామి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది.

ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది..

అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.



# నంద్యాల పట్టణంలో మట్కా నియంత్రనే లక్షంగా నంద్యాల సిసిఎస్ పోలీసులు మరియు 3 టౌన్ పోలీసుల ఉమ్మడి తనిఖీలు....

**06 మంది అరెస్ట్, 2,00,000/- రూపాయల నగదు స్వాదీనం....**
**జిల్లాలో మట్కా నియంత్రణే లక్ష్యంగా ప్రతిరోజు విస్తృత తనిఖీలు...**
**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్**

**నంద్యాల జిల్లా బ్యూరో :-నవంబర్ 25పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా మట్కా,జూదం మొదలగునవి నియంత్రించుటకు విస్రుత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నంద్యాల 3 టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలో నంద్యాల సిసిఎస్ పోలీసులు మరియు 3 టౌన్ పోలీసుల ఉమ్మడి తనిఖిలు నిర్వహించడం జరిగింది.

ఈ తనిఖిలలో క్రింద కనపరచిన ముద్దాయిలు మట్కా ఆడుటకు ప్రజలను ప్రేరేపించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయు చేయుచుండగా రాబడిన సమాచారం మేరకు సదరు పోలీసు అదికారులైన సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి.సురేష్ కుమార్,3 టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి మరియు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం, ఏసుదాసు ,రమణరాజు, కానిస్టేబుల్ మాలిక్, మద్దిలేటి ,వెంకటేశ్వర్లు ,శివన్న ,గాంధీ ,వేణు ల సహాయంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2,00,000/-రూపాయలను తదుపరిచర్య నిమిత్తం స్వాదినం చేసుకోవడమైనది.

**ముద్దాయి**

1 పశువుల శ్రీనివాసులు, బైర్మల్ స్ట్రీట్, నంద్యాల టౌన్ 30,000 రూపాయలు.

2. నందిపాటి చిన్న రామయ్య ఏ ఖలీల్, చింతరుగు నంద్యాల టౌన్ 20,000 రూపాయలు

3.కోట శ్రీనివాసరెడ్డి, గాజులపల్లె గ్రామం, మహానంది మండలం 10,000 రూపాయలు

4. దూదేకుల అన్వర్ భాష, తిమ్మాపురం గ్రామం, మహానంది మండలం 40,000 రూపాయలు



5.పిచిక హనుమంతు, హరిజన పేట, నంద్యాల టౌన్ 20,000 రూపాయలు 6.దూదేకుల రహిమాన్, గణేష్ నగర్, కర్నూల్ టౌన్ 80,000 రూపాయలులిస్వాదినం చేసుకున్న నగదు 2,00,000/-రూపాయలులి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైన ప్రజలకు అధిక డబ్బులు వస్తాయని ఆశ చూపించి పేద ప్రజల జీవితాలను మట్కా అనే జూదం వైపు మరల్చి వారి జీవితాలను నాశనం చేయుటకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు ఇలాంటి కార్యక్రమాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

# నంద్యాల లో ఘనంగ యాదవ కార్తీక వనభోజన కార్యక్రమం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 24 .పల్లె వెలుగు న్యూస్ :**నంద్యాల జిల్లా పద్మావతి నగర్ లో వెలసిన శ్రీ కృష్ణ భగవాన్ మందిరం నందు మొట్టమొ దటిసారిగా యాదవ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఆదివారము ఘనంగ నిర్వహించారు.ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పూజా కార్యక్రమాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పోటీలు నిర్వహించారు.నంద్యాల పట్టణ మరియు నంద్యాల పరిసరప్రాంతాలలోని యాదవ సోదరులు ,సోదరీమణులు కుటుంబ సమేతంగా భారీ గా విచ్చేసి జయప్రదం చేశారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన. తహసిల్దార్ వి. చంద్రశేఖర్ నాయక్

**జూపాడుబంగ్లా నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్ల మేరకు జూపాడుబంగ్లా తహసిల్దార్ వి చంద్రశేఖర్ నాయక్



పోలింగ్ కేంద్రాలు106,107 మరియు డిప్యూటీ తహసిల్దార్ సత్యదీప్ 252,154 పోలింగ్ కేంద్రాలకు వెళ్లి

ఓటర్ నమోదు మరియు తొలగింపు ప్రక్రియను స్వయంగా పరిశీలించి బిఎల్ఓ లకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. కొత్తగా ఓటర్ నమోదు కొరకు (ఫారం -6)-10,ఓటు తొలగింపు కొరకు(ఫారం-7)-3 ఓటు సవరణ, బదిలీ కొరకు (ఫారం -8)-7 దరఖాస్తులు వచ్చాయని తద్వారా తగిన ఫారం సమర్పించి నమోదు మరియు తొలగింపు సవరణ చేసుకోవచ్చని తెలిపారు ఓటర్లకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓటర్లు బిఎల్ఓ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వికలాంగ సోదరుడి కుటుంబాన్ని ఆదుకున్న రెడ్ క్రాస్



**ఆళ్లగడ్డ ప్రతినిధి. నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** :ఆళ్లగడ్డ మండలం దిగువ అహోబిలంలో నివాసముంటున్న కోనేటి కృష్ణ అనే వికలాంగుడి గుడిసె అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన విరికి రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంతో విలువైన కిచెన్ సెట్, బెడ్ షీట్, టార్పాలిన్, ఇంటి,వంట సామగ్రి అయిన నిత్యావసర వస్తువులు అందించడం జరిగిందని ఆళ్లగడ్డ రెడ్ క్రాస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్, ఆళ్లగడ్డ మండల రెడ్ క్రాస్ సభ్యులు తిరుపాలు, వీరేష్ ,వెస్లీ, ఈశ్వర్ , నాగేంద్ర శ్రీనివాసులు, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎక్కడ ఏ నిరుపేద గుడిసెలు కాలిపై ఇబ్బందులకు గురైనప్పుడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీ సహకారంతో రెడ్ క్రాస్ సంస్థ వారిని ఆదుకుంటుందని అందులో భాగంగా జిల్లా కమిటీ తరఫున విలువైన కిచెన్ సెట్ తార్పల్లిను బెడ్ షీట్ పంపిణీ చేయగా ఆళ్లగడ్డ మండల రెడ్ క్రాస్ సభ్యులు వికలాంగుడి కుటుంబానికి నెల రోజులకు సరిపడా బియ్యం సరుకులు కిరాణం సామాగ్రి పంపిణీ చేయడం చాలా అభినందనీయ విషయం అని తెలిపారు. అళ్లగడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రమాదం గురించి తెలియజేసిన వెంటనే స్పందించిన జిల్లా రెడ్రాక్స్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ వికలాంగుడి కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని , ఇతనికి , ఇతని తల్లికి ఇంతవరకు పెన్షన్ రావట్లేదని కావున సంబంధితిత అధికారులు, నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## యాదవుల చరిత్ర ఎంతో ఘనమైనది



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** :యాదవుల చరిత్ర ఎంతో ఘనమైనదని దాన్ని ప్రతి ఒక్కయాదవుడు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అఖిల భారత యాదవ మహాసభ రాయలసీమ జోన్ కన్వీనర్ శేష పణి యాదవ్, కాటంరాజు పచ్చిక బిళ్ళు పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు చింతల మోహన్ రావు యాదవ్, ఏపీ సచివాలయ గజిటెడ్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ అన్నారు. నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ దేవాలయం నందు యాదవ కార్తీక వనభోజనం కార్యక్రమము కమిటీ అధ్యక్షుడు పృథ్వి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యాదవులందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు, బాలురకు, బాలికలకు, యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు. క్రాంతి నగర్ మహిళలు చేసిన కోలాట నృత్యము అందరినీ ఆకట్టుకుంది. అందులో గెలిచిన వారికి యాదవ కార్తిక వనభోజన కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు పెరుగు కృష్ణ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు ఎస్ రఘు రాముడు యాదవ్, యాదవ సంఘం నాయకులు వాకా శివశంకర్ యాదవ్ , జయకుమార్ యాదవ్ ,విజయ గౌరీ యాదవ్, భోజనం చంద్ర శేఖర్ యాదవ్ , టీచర్ వెంకటేశ్వర్లు యాదవ్ , గోపాల్ యాదవ్,వెంకటేశ్వర్లు యాదవ్, శివయ్య యాదవ్ పాల్గొన్నారు.

## ఉల్లిగడ్డల బస్తాలను దొంగిలించిన దుండగులు

**కొత్తపల్లి: నవంబర్ 24పల్లె వెలుగు న్యూస్** రైతన్నలు కష్టపడి పండించిన ఉల్లిగడ్డల బస్తాలను దుండగులు దొంగిలించిన ఘటన లో ఆదివారం కేసు నమోదు అయిందని ఎస్సై కేశవ వెల్లడించారు వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామానికి చెందిన రాముడు %ం/శీ% వెంకట సుబ్బన్న అనే రైతు తను పండించిన పంటను తన కళ్లెందొడ్డిలో నిల్వ ఉంచిన 5 ఉల్లిగడ్డల సంచులను శనివారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకొని వెళ్లినారని, వాటి విలువ సుమారు 10,000/ రూపాయలు ఉంటుంది అని, రైతు వాపోయారు తనకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించాడు రాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చూస్తామన్నారు

# పేద ప్రజలకు సేవ చేస్తున్న పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అందరికీ ఆదర్శనీయుడు..

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

### విజయవంతంగా పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గోల్డెన్ జూబ్లీ మెగా వైద్య శిబిరం.. గ్రామీణ ప్రాంత పేదల కోసమే ఉచిత వైద్య శిబిరం ..

**నంద్యాల జిల్లా బ్యూరో :-నవంబర్ 25పల్లె వెలుగు న్యూస్** పుట్టిన సొంత ఊరిలో పేదలకు సేవ చేస్తున్న శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అందరికీ ఆదర్శనీయుడని రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో 50వ గోల్డెన్ జూబ్లీ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మెగా వైద్య శిబిరానికి శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్లు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి, పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేస్తున్న డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవ చేసే భాగ్యం ఎందరికో వస్తుందని అందులో దస్తగిరి రెడ్డి ముందుస్థానంలో నిలిచారని తెలిపారు. తనకున్న 10 ఎకరాల స్థలాన్ని పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తున్న ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాక నంద్యాలలో గత 25 సంవత్సరాలుగా గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ ను స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణ ఇస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా బ్యాంకింగ్ రంగంలో శిక్షణ ఇస్తూ ప్రతిష్టాత్మకంగా అవార్డులను పొందారని గుర్తు చేశారు. సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికీ పెద్దిరెడ్డి దస్తగిరి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ తనకు ఇలాంటి సేవ చేసుకునే అవకాశం రావడం తన తల్లిదండ్రులు కల్పించిన పుణ్యమేనని తెలిపారు. వారి కొడుకుగా తాను జన్మించడం సంతోషంగా ఉందని గుర్తు చేశారు. తన తండ్రి ద్వారా వచ్చిన పది ఎకరాల స్థలాన్ని పేద ప్రజల కోసం అందించి ఎంతోమంది పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నానని చెప్పారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. వైద్య శిబిరంలో ఎంతోమంది నిరుపేదలు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందుకుంటున్నారని వారి దీవెనలే నాకు శ్రీరామరక్ష అన్నారు. అంతేకాక పేద గర్భిణీలు వికలాంగులు వృద్ధుల కోసం ఉచితంగా అంబులెన్స్ వసతిని కల్పిస్తున్నాని అన్నారు. 50వ మెగా వైద్య శిబిరంలో 2000 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్లు మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. వారు



మాట్లాడుతూ మా అబ్బ జ్ఞాపకార్థం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ పేరున మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో 50వ గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి తన సొంతం ఊరికి మేలు చేయాలన్న లక్ష్యంతో నంద్యాలలో స్థిరపడినా ఈ గ్రామ ప్రజలకు సేవ చేస్తున్నానని గుర్తు చేశారు. మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రతినెల పేద రోగులకు మంచి వైద్యాన్ని అందిస్తున్న వైద్యులకు, అందుకు సహకరిస్తున్న శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల సిబ్బందిని అభినందించారు.





## ప్రజల ఐక్యతకు ప్రతీకగా వనభోజనాలు టీటీడీ ట్రస్ట్ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ గౌడ్

**మహానంది (నంద్యాల) నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్**

ప్రజల ఐక్యతకు ప్రతీకగా వనభోజనాలు నిలుస్తాయని టీటీడీ ట్రస్ట్ బోర్డు మెంబర్,నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. కార్తీకమాసం ఆదివారం సందర్భంగా కానాల సమీపంలోని బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానంలో గౌడ (ఈడిగ)సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసంలో వన భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు

.ఏ సమస్య వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటానని,సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మల్లెల రాజశేఖర్ గౌడ్ ను నంద్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు గుండ్రాతి శేషాద్రి గౌడ్,గౌడ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఉస్మాన్ భాష ఎం.ఎం ఈవెంట్స్ వారి ఆర్కెస్ట్రా,చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





## 6 మంది మట్కా బీటర్లు అరెస్ట్, రూ. 2 లక్షలు నగదు స్వాదీనం

**నంద్యాల క్రైమ్ . నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్**):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా మట్కా,జూదం మొదలగునవి నియంత్రించుటకు విశ్రుత తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నంద్యాల 3 టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలో నంద్యాల పోలీసులు మరియు 3 టౌన్ పోలీసుల ఉమ్మడి తనిఖిలు నిర్వహిం చారు. ఈ తనిఖిలలోముద్దాయిలు మట్కా ఆడుటకు ప్రజలను ప్రేరేపించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయు చేయుచుండగా రాబడిన సమాచారం మేరకు సదరు పోలీసు అదికారులైన ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్,3 టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి మరియు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం, ఏసుదాసు ,రమణరాజు, కానిస్టేబుల్ మాలిక్,మద్దిలేటి ,వెంకటేశ్వర్లు ,శివన్న ,గాంధీ ,వేణు ల సహాయంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2,00,000/-రూపాయలను తదుపరిచర్య నిమిత్తం స్వాదినం చేసుకోవడమైనది.

ముద్దాయిలు పశువుల శ్రీనివాసులు, బైర్మల్ స్ట్రీట్, నంద్యాల టౌన్ 30,000 రూపాయలు. నందిపాటి చిన్న రామయ్య ఏ ఖలీల్, చింతరుగు నంద్యాల టౌన్ 20,000 రూపాయలు ,కోట శ్రీనివాసరెడ్డి, గాజులపల్లె గ్రామం, మహానంది మండలం 10,000 రూపాయలు,దూదేకుల అన్వర్ భాష, తిమ్మాపురం గ్రామం, మహానంది మండలం 40,000 రూపాయలు ,పిచిక హనుమంతు, హరిజన పేట, నంద్యాల టౌన్ 20,000 రూపాయలు ,దూదేకుల రహిమాన్, గణేష్ నగర్, కర్నూల్ టౌన్ 80,000 రూపాయలు రూ. 2 లక్షలు స్వాదినం



చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైన ప్రజలకు అధిక డబ్బులు వస్తాయని ఆశ చూపించి పేద ప్రజల జీవితాలను మట్కా అనే జూదం వైపు మరల్చి వారి జీవితాలను నాశనం చేయుటకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు ఇలాంటి కార్యక్రమాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## చంద్రబాబు చేతికి జగన్ జుత్తు!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు మహర్దశ నడుస్తున్నట్టుగా ఉంది. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనను ముప్పుతిప్పలు పెట్టడమే కాకుండా చివరకు జైలుకు కూడా పంపిన జగన్మోహన్‌రెడ్డి జుత్తు మాత్రమే కాదు%-% ఏకంగా పీక ఇప్పుడు చంద్రబాబు చేతికి చిక్కింది. మొదటి నుంచీ డబ్బు పిచ్చి ఉన్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత రెచ్చిపోయారు. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుడు కావాలన్న దురాశను అణువణువునా నింపుకొన్న గౌతమ్ అదానీతో చేతులు కలిపారు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలపై 25 ఏళ్లలో దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల అదనపు భారం పడేలా అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం తెర మీదకు వచ్చింది. రెండు రోజుల క్రితం వరకు గుట్టుగా ఉన్న ఈ అతి భారీ కుంభకోణం అమెరికా చట్టాల పుణ్యమా అని వెలుగులోకి వచ్చింది. దీంతో చంద్రబాబు చేతికి పాశుపతాస్త్రం దొరికినట్టయింది. ఒకవైపు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యతతోపాటు రాజకీయ ప్రత్యర్థి జగన్‌రెడ్డిని రాజకీయంగా దెబ్బతీసే గొప్ప అవకాశం ఈ కేసు వెలుగులోకి రావడంతో చంద్రబాబుకు లభించింది. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు అక్రమ సంపాదనకు అలవాటుపడిన జగన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 'నాకేంటి?' అన్న ధోరణిలోనే వ్యవహరించారు. ఫలితంగానే ఈ కేసు జగన్ మెడకు చుట్టుకుంది. 'గతంలో నేను అధికారంలో ఉన్నానా? ఎప్పుడైనా నేను సెక్రటేరియట్‌కు వెళ్లానా?' అని ఫీంకరించిన జగన్‌రెడ్డి ఇప్పుడు కూడా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకీ) అనే కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటే అవినీతికి పాల్పడ్డానని ఎలా చెప్పగలరని బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. సెకీని అడ్డుపెట్టుకొని అదానీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నందుకు జగన్‌రెడ్డికి 1750 కోట్ల రూపాయలు లంచంగా వచ్చినట్టు అమెరికా దర్యాప్తు సంస్థలు న్యాయస్థానానికి సమర్పించిన చార్జ్‌షీటులో పేర్కొన్నాయి. తనకు ఏ పాపం తెలియదని జగన్‌రెడ్డి బుకాయించే అవకాశం లేకుండా అమెరికా దర్యాప్తు సంస్థలు ఈ వ్యవహారంలో ఆధారాలు సేకరించాయి. అమెరికాలో ఉంటున్న గౌతమ్ అదానీ ప్రతినిధి సాగర్ అదానీ ఫోన్‌ను అమెరికా దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొని విశ్లేషించినప్పుడు ఈ ముడుపుల బాగోతం బయటపడింది. అమెరికాలోని పెట్టుబడిదారుల నుంచి అదానీ గ్రూపు సేకరించిన వేల కోట్ల నిధుల నుంచి దాదాపు 2200 కోట్లను ముడుపుల కోసం మళ్లించారు. భారతదేశంలో ఏయే రాష్ట్రాలలో ఎవరెవరికి ఎంత మొత్తంలో లంచాలు ఇచ్చారనే వివరాలు కూడా సాగర్ అదానీ ఫోన్‌లో లభించాయి. దీంతో ఈ కేసులో తిరుగులేని ఆధారాలు లభించినట్టయింది. ఇప్పుడు ఈ సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఎప్పుడు ఎలా జరిగిందో చూద్దాం!

భవిష్యత్ అవసరాల కోసం పది వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు జగన్‌రెడ్డి ప్రభుత్వం 2021లో టెండర్లు పిలిచింది. అంతకు కొద్దిగా ముందు కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ 12000 మెగావాట్ల సోలార్ విద్యుత్ సరఫరాకు టెండర్లు పిలవగా... యూనిట్ 2.92 రూపాయల వంతున సరఫరా చేయడానికి అదానీ గ్రీన్ ఎనర్జీ, అజూర్ పవర్ ఎనర్జీ లిమిటెడ్ టెండర్లు దాఖలు చేసి దక్కించుకున్నాయి. తాము ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలు సరఫరా చేసే విద్యుత్‌ను ఆయా రాష్ట్రాలకు సరఫరా చేసి ఏడు శాతం కమీషన్లు తీసుకోవడం వరకే సెకీ పాత్ర పరిమితం. అంటే, ప్రైవేటు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య కేంద్ర సంస్థ అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందన్న మాట! అదానీ, అజూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న సెకీద్వారా యూనిట్ 2.92 రూపాయల వంతున విద్యుత్ కొనుగోలు చేయడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు రాలేదు. ఇదే సమయంలో రాజస్థాన్‌లో ఉత్పత్తి అయిన సోలార్ పవర్‌ను యూనిట్‌కు 1.99 పైసలకే గుజరాత్‌కు విక్రయించారు. దీంతో భవిష్యత్తులో సోలార్ విద్యుత్ ధరలు పడిపోతాయని భావించిన గౌతమ్ అదానీ రంగప్రవేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని కలిశారు. ఆ వెంటనే సెకీ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాసింది. అదానీ, అజూర్ కంపెనీలతో 2.92 రూపాయలకు కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ యూనిట్ 2 రూపాయల 49 పైసలకే సరఫరా చేస్తామని సెకీ ఆఫర్ ఇచ్చింది. అంతకు ముందే అప్పటి ముఖ్యమంత్రితో అదానీ సమావేశం జరగడంతో రాష్ట్ర ప్రభుత్వం పది వేల మెగావాట్ల విద్యుత్ కోసం పిలిచిన టెండర్లను రద్దు చేసుకుంది. ఇదంతా రహస్యంగా జరిగిపోయింది. ఇప్పుడు సెకీతో ఒప్పందం కుదుర్చుకుంటే కుంభకోణం జరిగిందని ఎలా చెబుతారు? అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. గతంలో నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్(ఎన్బీసీసీ) అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఉండేది. పోటీ లేకుండా పనులు దక్కించుకోవాలనే కంపెనీలు ఎన్బీసీసీని కవచంగా వాడుకునేవి. పనులను ముందుగా ఎన్బీసీసీకి నామినేషన్‌పై కట్టబెట్టేవారు. ఆ తర్వాత ఎన్బీసీసీ నుంచి బ్యాక్ టు బ్యాక్ ఒప్పందం కింద డీల్ కుదుర్చుకున్న కంపెనీలు పనులు పొందేవి. చివరికి ఇదొక ప్రహసనంగా మారడంతో ఎన్బీసీసీ ఉనికిలో లేకుండా పోయింది. ఇప్పుడు సోలార్ విద్యుత్ ప్రమోషన్ పేరిట ఏర్పాటైన సెకీ కూడా ఎన్బీసీసీ బాపతే. ఇదొక కమీషన్ ఏజెంట్ పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు అదానీతో కుదుర్చుకున్న ఒప్పందంలో నిబంధనల ఉల్లంఘన ఎలా జరిగిందో, రాష్ట్ర ప్రజలపై రెండు మూడు లక్షల కోట్ల రూపాయల వరకు అదనపు భారం ఎలా పడబోతున్నదో చూద్దాం!

**ధరల షాకు ప్రజలకే!** అదానీతో రహస్య అవగాహన కుదిరిన తర్వాత అప్పటికే పిలిచిన పదివేల మెగావాట్ల టెండర్లను రద్దు చేసుకున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం సెకీ ద్వారా అదానీ నుంచి 12000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అదానీ కంపెనీతో యూనిట్‌కు 2.92 రూపాయలు చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకున్న సెకీ రాష్ట్ర ప్రభుత్వానికి యూనిట్ 2.49 రూపాయలకే సరఫరా చేయడానికి ఆఫర్ ఇవ్వడం గమనార్హం. మొత్తానికి యూనిట్‌కు 2.49 రూపాయల వంతున చెల్లించే విధంగా రూపొందించిన ప్రతిపాదనలను జగన్ మంత్రి మండలి ఆమోదించింది.

# వెలితిని పూర్తి చేస్తుందనే బలమైన నమ్మకంతో..





తనకు కాబోయే భార్య, నటి శోభితా ధూళిపాళ్లను (%ాశీఎష్ట్రఙ్ఖు ఱష్ట్రబశ్రీఱజూఖశ్రీఖ%) ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు అక్కినేని నాగచైతన్య (%చీఖస్త్రు జష్ట్రుఱ్ఖుఅఖు%). తన జీవితంలో ఏర్పడిన వెలితిని ఆమె పూర్తి చేస్తుందన్నారు. ఆమెతో జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నానని అన్నారు. "మా పెళ్లి చాలా సింపుల్‌గా, సంప్రదాయబద్ధంగా జరగనుంది. ఈ వేడుకల్లో ఆర్భాటాలకు చోటు లేదు. ఉత్సాహంగా పనులు జరుగుతున్నాయి. గెస్ట్ లిస్ట్, పెళ్లికి సంబంధించిన ఇతర విషయాలను ఇద్దరం కలిసి నిర్ణయిస్తున్నాం. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ మా కుటుంబానికి ఎంతో ప్రత్యేకం. స్టూడియోలోని తాతగారి విగ్రహం ఎదురుగా మా పెళ్లి జరగనుంది. ఆయన ఆశీస్సులు మాపై ఎప్పుడు ఉండాలనే ఉద్దేశంతో ఇరు కుటుంబాలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి. ఆమెతో కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ఆశగా ఎదురుచూస్తున్నా. తనకు నేనెంతో కనెక్ట్ అయ్యా. తను నన్ను బాగా అర్థం చేసుకుంది. నా జీవితంలో ఏర్పడిన శూన్యాన్ని తను పూడుస్తుందని నమ్ముతున్నా" అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూయలో ఆయన చెప్పారు. నాగచైతన్య – శోభితా ధూళిపాళ్ల వివాహం డిసెంబర్ 4న హైదరాబాద్‌లో జరగనుంది. ఇరు కుటుంబాల పెద్దలు, ఆత్మీయుల సమక్షంలో ఈ వేడుక జరగనుందని తెలుస్తోంది. దీనిపై తాజాగా నాగార్జున (%చీఖస్త్రుతీయబఱు%) కూడా స్పందించారు. "కుటుంబసభ్యులు, సన్నిహితులు, సినీ ప్రముఖులు మొత్తం 300 మందిని పిలవాలని అనుకుంటున్నాం. స్టూడియోలో అందమైన సెట్‌లో వీళ్ల పెళ్లి జరగనుంది.

అలాగే పెళ్లి పనులు కూడా వాళ్లిద్దరే చేసుకుంటామన్నారు" అని అన్నారు. రిసెప్షన్ వివరాలను త్వరలో తెలుపుతామని నాగ్ చెప్పారు. నాగచైతన్య ప్రస్తుతం 'తండేల్' చిత్రం చేస్తున్నారు. చందు మొండేటి దర్శకుడు. సాయిపల్లవి కథానాయిక. దాంతోపాటు కార్తిక్ దండు దర్శకత్వంలో ఓ సినిమాను చై పుట్టినరోజు సందర్భంగా ప్రకటించారు.

# అవి పరువు హత్యలు కాదు.. కక్షపూరిత గౌరవ హత్యలు





నవరస కలైకూడమ్ అనే పేరుతో కొత్తగా స్థాపించిన నిర్మాణ సంస్థ నిర్మించిన 'నెంజు పొరుక్కుదిల్లైయే' సినిమా సామాజిక దృష్టి కోణంలో నిర్మించారని డీపీఐ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు తొల్ తిరుమావళవన్ అన్నారు. ఈ సినిమాతో అరవింద్ రియో, కాళిదాస్ హీరోలుగా.. భువనేశ్వరి రమేష్ బాబు, నిత్యారాజ్ హీరోయిన్లుగా వెండితెరకు పరిచయమవుతున్నారు. ఇతర పాత్రల్లో జేసన్ కౌశి, శశికుమార్ తదితరులు నటించారు. చిత్ర నిర్మాత క్రీస్తుదాస్ ప్రతినాయకుడి పాత్రను పోషించారు. ఎంఎస్ సుదర్శన్ సంగీతం అందించిన ఈ చిత్రానికి కెమెరా అబ్దుల్ కె.రహమాన్. నిర్మాతలు క్రీస్తుదాస్, యోబు శరవణన్, బ్యూలా క్రీస్తుదాస్. ఈ చిత్రం ఆడియో, ట్రైలర్ రిలీజ్ వేడుక తాజాగా చెన్నైలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుమావళవన్ మాట్లాడుతూ.. "టైటిల్ ఎంపికలోనే సామాజిక బాధ్యతను గుర్తు చేస్తోంది. సినిమా తీస్తే సామాజిక సందేశంతో ఉండాలన్న బాధ్యత నేటి యువతలో ఉండటం సంతోషంగా ఉంది. ప్రేమ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ప్రేమ సహజమైనది. ఇది సహజసిద్ధంగా కలుగుతుంది. సమాజంలో మార్పు కోసం ప్రేమ అనే ఆయుధాన్ని ఉపయోగించాలి. ప్రేమను కృత్రిమంగా సృష్టించలేం. ప్రేమ ఎంతటి ప్రభావాన్ని చూపిస్తున్నదే ముఖ్యం. ప్రేమ వివాహాలు చేసుకున్న తర్వాత ఉత్పన్నమయ్యే సమస్యలను కారణంగా చూపి పరువు హత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటివి పరువు హత్యలు కాదు. కక్షపూరిత గౌరవ హత్యలు. తాము అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్లలను హత్య చేయడమంటే కిరాతక చర్యతో సమానం.

పరువు హత్యలు, శిశు హత్యలు మన దేశంలోనే ఎక్కువ. ఈ రెండింటిని నిర్మూలించాలి. లింగవివక్ష లేకుండా సమాన హక్కులు కల్పించినపుడే ఈ పరిస్థితి మారుతుంది. ఇప్పటివరకు అనేక సినిమాలు వచ్చాయి. భవిష్యత్తులో వచ్చే సినిమాలు కూడా ఈ సందేశాన్ని ఇచ్చేలా ఉండాలి. ప్రేమను అంగీకరించ లేకపోవడానికి ప్రధాన కారణం మన సామాజిక నిర్మాణమే. మనకు ఇష్టం లేకపోయినా మనపై కులముద్ర వేస్తున్నారు. సమాజంలో ఎదురయ్యే తీవ్రమైన ఒత్తిడి కారణంగానే ప్రేమను నేరంగా పరిగణిస్తున్నారు. ఇందులో స్త్రీ బాధితురాలిగా మారిపోతుంది. ఇలాంటి విషయాలన్నీ సినిమాల్లో ఎత్తి చూపాలి. చిత్రరంగంలోకి ప్రగతిశీల ఆలోచనపరులు రావాలి. ఒక మంచి చిత్రాన్ని నిర్మించిన నిర్మాతలకు శుభాకాంక్షలు" అని అన్నారు. ఆ తర్వాత నిర్మాతలు, హీరో హీరోయిన్లు, యూనిట్ సభ్యులు ప్రసంగించారు.

# ప్లీజ్.. ఆయనపై విమర్శలు ఆపండి..

సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయన సతీమణి సైరా బాను (%ుఖఱతీఖు ఝఱబ%)మూడు దశాబ్దాల వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రెహమాన్‌ను తప్పుబడుతూ వార్తలు వస్తున్న నేపథ్యంలో సైరా బాను స్పందించారు. ఆయన ఎంతో గొప్ప వ్యక్తి అని ఆమె కొనియాడారు. "ప్రస్తుతం నేను ముంబయిలో ఉన్నా. గత కొన్ని నెలలుగా నా ఆరోగ్యం బాలేదు. ఆ కారణంతోనే ఆయనకు దూరంగా ఉండాలనుకున్నా. యూట్యూబ్, తమిళ మీడియాను ఒక్కటే కోరుకుంటున్నా. దయచేసి ఆయన గురించి ఎలాంటి చెడు ప్రచారం చేయవద్దు. ఆయన చాలా మంచి మనసు ఉన్న వ్యక్తి. ప్రపంచంలో ఉన్న గొప్ప వ్యక్తుల్లో రెహమాన్ ఒకరు. సైరా ఎక్కడికి వెళ్లిందని అందరూ మాట్లాడుకుంటున్నారు. ట్రీట్‌మెంట్ కోసం ముంబయి వచ్చా. ఆయన అంటే నాకెంతో ఇష్టం. ఆయనకు కూడా నేనంటే ఇష్టం. ఆయనపై విమర్శలు చేయడం ఇకనైనా ఆపండి. మేము ఇంకా అధికారికంగా ఏమీ ప్రకటించలేదు. కాబట్టి ఈ క్లిష్ట సమయంలో మా ప్రైవసీకి భంగం కలిగించవద్దు. త్వరలోనే నేను చెన్నై వస్తా.ఆయన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించవద్దు" అని ఆమె కోరారు. 29 ఏళ్ల వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ ఈ నెల 19న రెహమాన్ ఒక పోస్ట్ పెట్టారు. పరస్పర అంగీకారంతో తాము విడిపోతున్నామని చెప్పారు. అదే రోజున ఆయన బృందంలోని బేస్ గిటారిస్ట్ మోహినిదే కూడా తన భర్త నుంచి విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో ఎన్నో ప్రచారాల తెరపైకి వచ్చాయి. ఈ రెండు జంటల విడాకులకు ఎలాంటి సంబంధం లేదని సైరా తరఫు న్యాయవాది ఇటీవల తెలిపారు. తన తండ్రి గురించి తప్పుడు కథనాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందని రెహమాన్ తనయుడు అమీన్ పోస్ట్ పెట్టాడు. మోహినిదే కూడా ఈ వార్తలపై స్పందించింది. తన విడాకులు వ్యక్తిగతమని తెలిపింది.



# ఆ పద్ధతి మనిషి ఎదుగుదలకు అడ్డంకిగా మారుతుంది



అభిషేక్ బచ్చన్ (%ూఎష్ట్రఅంష్ట్రవని దీుఎష్ట్రఎష్ట్రుఅ%)తాజాగా నటించిన చిత్రం 'ఐ వాంట్ టు టాక్' (%ఱ ఖుత్్శీ ఖశ్రీఎ%). ప్రస్తుతం ఆయన ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. దీనిలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నెగటివిటీపై అభిషేక్ మాట్లాడారు. "హిందీలో ఒక సూక్తి ఉంటుంది. విషయం ఏదైనా సరే.. నువ్వు ఆచరించేది మంచి అయినప్పుడు దాన్ని ఎప్పటికీ వదలకూడదు. ప్రాథమిక విలువలు మార్చుకోకూడదు. అన్నింటి నుంచి అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలి. ఇదే నేను నమ్ముతా. నెగటివిటీని చూసి మారను. ఎప్పుడూ పాజిటివ్‌గానే ఉండాలనుకుంటా. ప్రతి మనిషి జీవితంలో ఇలాంటివి సర్వసాధారణం. సమస్య ఎంత పెద్దది అయినా.. ఆశతో ముందుకు అడుగు వేయండి. అలా కాకుండా సమస్య వచ్చినప్పుడు దాని నుంచి దూరం వెళ్లిపోతే.. అది కూడా తప్పు అంటారు. విమర్శలను నేను పట్టించుకోను. మనిషి ఎదుగుదలకు అది అడ్డంకిగా మారుతుందన్నారు" అని అన్నారు.

గతంలో అమితాబ్ బచ్చన్ ((%ూఎఉ్ష్ట్రుఎ దీుఎష్ట్రఎష్ట్రుఅ%)కూడా పరోక్షంగా కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. "నా కుటుంబం గురించి నేను అరుదుగా మాట్లాడుతుంటా. ఎందుకంటే అది నా సామ్రాజ్యం. దాని గోపత్యను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది. అసత్య ప్రచారాలు ఎప్పటికీ అలాగే ఉంటాయి. పూర్తి సమాచారం తెలుసుకోకుండా అవాస్తవాలను మాత్రమే ప్రచారం చేస్తుంటారు. ఏదైనా విషయం గురించి మాట్లాడేటప్పుడు దాని గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అది నిజమైన వృత్తి ధర్మం" అని తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. 'ఐ వాంట్ టు టాక్' చిత్రాన్ని సూజిత్ సర్కార్ తెరకెక్కించారు. అర్జున్ అనే ఎన్నారై పాత్రలో అబి?షేక్ నటించారు. జీవితాన్ని మార్చే ఒక శస్త్ర చికిత్స చేయించుకోవడానికి తనను తాను సిద్ధం చేసుకునే ఓ వ్యక్తి కథ ఆధారంగా రూపొందిన చిత్రమిది.

# పట్నాలో ఫైరు.. చెన్నై వైల్డ్ ఫైర్..



వరుస ఈవెంట్‌లతో అభిమానుల్లో వైల్డ్ ఫైర్ హీట్ పెంచుతున్న పుష్ప ది రూల్..
అల్లు అర్జున్‌కు తమిళ అమ్మాయిలు ప్రేమతో స్వాగతం.. (%ఖఎఆశ్రీ శ్రీఖసఎ ఖీఖఅం)
చెన్నైలో కిక్కిరిసిన అభిమానులు సమక్షంలో కిస్సిక్ సాంగ్ లాంచ్..
అసలు తగ్గేదేలే అంటున్న చెన్నై ఐకాన్‌స్టార్ ఫ్యాన్స్..

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగాసుకుమార్ దర్శకత్వం వహిస్తున్న 'పుష్ప – ది రూల్'చిత్రం డిసెంబర్ 5న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ముమ్మరం చేసింది. ఇటీవల పట్నాలో ట్రైలర్ లాంచ్ చేశారు.



# సింగర్ మంగ్లీకి అరుదైన గౌరవం



తెలుగు వారికి మంగ్లీ (%ఝఅస్త్రశ్రీఱ%)గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు.. సింగర్ గా బాగా పాపులర్ అయ్యింది.. తన ప్రత్యేకమైన గొంతుతో అందరిని ఆకట్టుకుంటుంది. ముందు ప్రైవేట్ సాంగ్స్ తో కెరీర్ మొదలుపెట్టిన టాలీవుడ్ లో పాపులర్ సింగర్. ప్రస్తుతం పాటల్లో ఆమె ట్రెండ్ నడుస్తోంది. . ఫోక్, డివోషనల్, ఐటెం సాంగ్స్ కి ఆమె పెట్టింది పేరు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా ప్రతి సాంగ్ లో తన మార్క్ చూపిస్తుంది.. సింగర్ అయ్యాక వరుస ఆఫర్స్ తో స్టార్ సింగర్ అయింది. ఇక మంగ్లీకి సొంతగా యూట్యూబ్ ఛానల్ ఉంది. అందులో రకరకాల పాటలను పాడుతూ క్రేజ్ సొంతం చేసుకుంది.. గత కొన్నేళ్లుగా మంగ్లీ టాలీవుడ్ లో సత్తా చాటుతుంది.

జార్జి రెడ్డి (%+వశీతీస్త్రవ =వ్సఎ%) మూవీలోని 'రాయల్ ఎన్ఫీల్డ్' సాంగ్ మంగ్లీకి మంచి పేరు తెచ్చింది. అనంతరం అల వైకుంఠపురంలో 'రాములో రాములా', లవ్ స్టోరీ చిత్రంలోని 'సారంగదరియా'తో పాటు అనేక సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆమె తో పాడించిన పాటలు జనాలను తెగ ఆకట్టుకుంటున్నాయి.. దాంతో సినీ దర్శకులు ఆమెతో పాట పాడించాలని ఫిక్స్ అవుతున్నారు. సంగీత ప్రపంచంలో ఆమె అందుకున్న విజయాలకు గానూ ఇటీవలే సంగీత నాటక అకాడమీ నుంచి 'ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్' యువ పురస్కారానికి (%ఖర్ఖుస దీఱంఎఆశ్రీశ్రీఖష్ట్ర ఖష్ట్రుఅ్బఖు ్రాబతీఖుంఝతీ%)ఎంపికైంది. ఆమె ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అతిరథ మహారథుల సమక్షంలో అందుకున్నారు. అంచెలంచెలుగా ఎదుగుతున్న సత్యవతీ చౌహాన్ అలియాస్ మంగ్లీ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని పురస్కార నిర్వాహకులు అన్నారు



# అషు రెడ్డి గ్లామర్

